ఉదయం ** PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

విజయవాడ
శనివారం
3—5—1980
ANDHRAPATRIKA
Regd H/V.I No.49

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటం . 67
సంచిక . 32
పుటలు : 6
వెల : 35 పైసలు

32/552

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, కాజా సినీ వార్తలతో వెలువడుచున్నది. తప్పక చదవండి!

ఆంధ్రపత్రిక
చందా వివరాలు

	ఏజంటు ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
1 నెలకు	10-90	11-50
3 నెలలకు	32-70	34-50
6 నెలలకు	65-40	69 00
12 నెలలకు	130 80	138-00

9 శాసనసభలకు నామినేషన్ల ఘట్టం పూర్తి: దాదాపు 20 వేల అభ్యర్థిత్వాలు దాఖలు

న్యూఢిల్లీ, మే 2 : రద్దయిన తొమ్మిది రాష్ట్రాల శాసనసభలకు ఈ నెల జరుగనున్న ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల దాఖలకు ఆఖరు రోజయిన నేడు నామినేషన్లు కుప్పతెప్పలుగా దాఖలయ్యాయి. నేడు వచ్చిందు వేల నుంచి పదిహేను వేల వరకు నామినేషన్ల దాఖలయి ఉండవచ్చునని అంచనా వేయబడింది.

నామినేషన్ల రద్దీ విపరీతమయి పోవడంతో కొన్ని చోట్ల రిటర్నింగ్ ఆఫీసర్లు అదనపు సిబ్బందిని నియమించుకోవలసి వచ్చింది.

దూర ప్రాంతాల నుంచి, మారుమూల ప్రాంతాల నుంచి కూడా సమాచారం అందిన మేరకు నామినేషన్లు భచ్చితంగా ఎన్ని దాఖలయింది కొద్ది రోజులకి వెల్లడి కావచ్చు.

మొత్తం తొమ్మిది శాసనసభల్లోని రెండు వేల రెండు వందల ముప్పయి ఏడు స్థానాలకు పదిహేనువేల నుంచి ఇరవయి వేల వరకు నామినేషన్లు దాఖలయి ఉండగల అవకాశం ఉన్నది.

వివిధ రాజకీయ పక్షాలకు, ముఖ్యంగా ఇందిరా కాంగ్రెస్‌కు చెందిన అభ్యర్థులు నేటి ఉదయం నుంచి రిటర్నింగ్ ఆఫీసులకు పెద్ద సంఖ్యలో వచ్చారని భోపాల్ నుంచి వార్త వచ్చింది.

భోపాల్ నగరంలోని నాలుగు శాసనసభా స్థానాలకు రెండు వందల ఒక్కమంది నామినేషన్లు దాఖలు చేశారు

ఉత్తరప్రదేశ్‌లో ఆగ్రా జిల్లాలో పద కొండు స్థానాలకు రెండు వందల నలభయి నామినేషన్లు దాఖలయ్యాయి రాయబరేలీలోని ఏడు స్థానాలకు తొంభయి అరుగురు పోటీ చేస్తున్నారు

రాజస్థాన్‌లో నేడు నామినేషన్ల దాఖలు చేసిన రెండు వందల మందికి పైగా అభ్యర్థులలో ఇందిరా పి సి సి అధ్యక్షుడు శ్రీ రామకిషోర్ వ్యాస్, మాజీ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్ జోషి ఉన్నారు ఇందిరాకాంగ్రెస్ గెలిస్తే శ్రీ వ్యాస్ ముఖ్యమంత్రి కావచ్చు. ఆయన రెండు నియోజక వర్గాల నుంచి నామినేషన్లు దాఖలు చేశారు

ఒరిస్సాలో నేడు వందలాది మంది నామినేషన్లు దాఖలు చేశారు వారిలో ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులు శ్రీ బిజూపట్నాయక్ [లోక్‌దల్], శ్రీమతి నందినీసత్పతి, శ్రీ బినాయక్ ఆచార్య, శ్రీ బంకాబిహారీ దాస్ [ఏ ఐ సి సి—యు ప్రధాన కార్యదర్శి] కూడా వున్నారు

ఒరిస్సా శాసనసభలో మొత్తం నూట నలభయి ఏడు స్థానాలున్నాయి ఇందిరా కాంగ్రెస్ అన్నిస్థానాలకు పోటీచేస్తున్నది లోక్‌దల్, జనతాపార్టీ [చంద్రశేఖర్‌వర్గం] కలిసి నూట ముప్పయి తొమ్మిది స్థానాలకు పోటీ చేస్తున్నాయి భారతీయ జనతాపార్టీ ముప్పయి స్థానాలకు పోటీచేస్తున్నది

—o—

బాబాహర్‌దేవ్ సింగ్‌పై దాడి బెదిరింపు కేబులు: సి.బి.ఐ. పరిశీలన

న్యూఢిల్లీ, మే 2 నిరంకారీల కొత్త అధివేత బాబాహర్‌దేవ్‌సింగ్‌పై కూడా దాడి చేస్తామని హెచ్చరిస్తూ నిరంకారి కార్యాలయానికి వచ్చిన లేఖలను సి.బి.ఐ పరిశీలిస్తున్నది

హిందీ,గురుముఖి భాషల్లో కల ఈ ఉత్తరాలలోని దస్తూరీలను నిపుణులు పరీక్షిస్తున్నారని, సి.బి.ఐ వర్గాల వారు చెప్పారు

గౌహతి, మే 2 అస్సాం పి డి ఆర్ నెస్‌ను నవాలు చేస్తూ శ్రీ జతిన్‌గోస్వామి దాఖలు చేసిన రిట్ దరఖాస్తు విచారణను మే 12 వరకు గౌహతి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఇచోతోంబిసింగ్ వాయిదావేశారు.



నాగబూమిలో జమీర్ మంత్రివర్గానికి ముప్పు

కోహిమా, మే 2 • యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్,నాగ జాతీయ పార్టీ [ఎన్ ఎన్. పి] ల ఫునస్సమీకరణతో నాగ జాతీయ డెమొక్రాటిక్ పార్టీ అనే క్రొత్త ప్రాంతీయ పార్టీ ఏర్పాటుకావడంతో నాగభూమిలో 15 రోజుల క్రిందట ఎన్. సి. జమీర్ నాయకత్వాన ఏర్పాటయిన సమైక్య లెజిస్లేచర్ పార్టీ ప్రభుత్వం సంకోభంలోపడింది. 60 మంది సభ్యులు గల సభలో తమకు 39 మంది సభ్యుల మద్దతు ఉన్నట్లు ఈ కొత్త పార్టీ చెబుతున్నది.

తమ పార్టీ ఏర్పాటును గురించి, రాష్ట్ర శాసనసభలో తమకు గల బలాన్ని గురించి గవర్నరుకు తాము వివరించామని కొత్తగా ఏర్పాటయిన ఎన్. ఎన్ డి పి సభ్యులు నెటి ఉదయం ఇక్కడ విలేకరులకు చెప్పారు

ఎన్ ఎన్. డి పి శాసనసభ పార్టీ నాయకుని ఎన్నిక త్వరలో జరుగుతుందని వారన్నారు

ఎన్ ఎన్. పి. నాయకుడు జె బి. జసోక్, నలుగురు మాజీ యు డి ఎఫ్ మంత్రులతో ఒక సంయుక్త ప్రకటన చేస్తూ, ప్రస్తుతం రాష్ట్రంలో వెలకొన్న అస్థిర రాజకీయ పరిస్థితుల దృష్ట్యాను, నాగభూమి ప్రజల శ్రేయస్సు దృష్ట్యాను, ఎన్. ఎన్. పి. యు. పి ఎఫ్ లు ఒకే ప్రాంతీయ పార్టీగా పునఏర్పడినానికి నిర్ణయించినట్లు తెలిపారు

భవిష్యత్ కార్యాచరణకై నిర్ణయానికి ఎన్ ఎన్ డి. పి. సమావేశం నేడిక్కడ జరుగుతుందని ఈ ప్రకటన తెలిపింది.

నాగ జాతీయ పార్టీలో 11 మంది శాసన సభ్యులున్నారు. వీరిలో 7గురు జమీర్ మంత్రి వర్గంలో మంత్రులు

ఎన్ ఎన్ పి మంత్రులు నేడు మంత్రి వర్గం నుంచి రాజీనామా చేయవచ్చునని వారి నాయకుడు శ్రీ జసోక్ విలేఖరులకు చెప్పారు. ఎన్. ఎన్ పి ముద్దతు ఉపసంహరించు కొన్నట్లు తనకు ఎలాంటి పత్రమూవం అంద లేదని ముఖ్యమంత్రి శ్రీ జమీర్ చెప్పారు.

ఏలూరుకాల్వ పైరు. 29 లక్షల వ్యయంతో మరొక వంతెన

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, మే 2 ఇక్కడి పాసు మూన్‌పేటలో ఏలూరు కాలువపై రు. 29 లక్షల వ్యయంతో మరొక వంతెన నిర్మాణం చేపట్టబడింది కలెక్టరు శ్రీ ఎ. వి ఎన్ నేటి ఉదయం ఈ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మునిసిపాలిటి నిధులతో ఇరిగేషన్ శాఖవారు ఈ వంతెనను నిర్మిస్తారు.

గాంధినగర్ ప్రాంతాన్ని రైల్వేస్టేషన్, పూర్ణానందంపేట, కేదారేశ్వరపేట మున్నగు ప్రాంతాలకు కలుపుతూ, ఏలూరుకాలువ తాకులపై ఉన్న ప్రస్తుత వంతెన, పెరిగిన రద్దీకి చాలకపోవడంతో, దానికి 100 గజాల ఎగువన ఈ వంతెన నిర్మాణం చేపట్టబడింది. ఈ వంతెన క్రొత్తగా కట్టబడిన రైల్వేస్టేషన్ భవనాలకు అభిముఖంగా ఉంది. హనుమాన్ పేట ఏలూరు రోడ్డు, బందరు రోడ్డు ప్రాంతాలకు నేరుగా ప్రయాణికులు పోవడానికి, రావడానికి ఉపయోగపడుతుంది. అజిత్‌సింగ్ నగర్ ప్రాంతం వాసులకు, క్రొత్తగా కాలువ గట్లు పదవారికి పునరావాసం కల్పించడతన్న పాయకాపురంవాసులకువీలుగా ఉండేందుకు ముత్యాలంపాడు వద్ద ఏలూరు కాలువపై మరొక వంతెన నిర్మాణం ప్రస్తుతం మరుకుగ సాగుతోంది. మెయిన్ కాలువపై కూడా 4 రస్తాల వంతెన నిర్మాణం అవుతోంది.

ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ పాయకాపురం వద్ద లోగడ సేకరించిన 162 ఎకరాలకు తోడు మరో 200 ఎకరాల స్థలం సేకరించబడిందని, ఆ ప్రాంతంలో రోడ్లు మరుగుదొడ్లు, మంచినీటి వసతి మున్నగు కనీస వసతుల కోసం మునిసిపాలిటీ రు. 17 లక్షల వ్యయం చేస్తున్నదని చెప్పారు. పుష్కరాలు [సెప్టెంబరు] వాటికి ఈ వంతెన నిర్మాణం పూర్తికావడం, కాలువ గట్లపై ఆక్రమణలు తొలగింపబడ్డటం, ప్రధాన రహదారులపై రద్దీ తగ్గించడానికి వీలుగా కాలువ గట్లపై అనుబంధ రహదారులు నిర్మిస్తుంటం, ముఖ్యమయిన ప్రాంతాల్లో శక్తివంతమైన విద్యుద్దీపాలు ఏర్పాటుకావడంతో సమీపంలో నగరం సుందరవంతంగా తీర్చిదిద్దగలమన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

మునిసిపల్ ప్రత్యేకాధికారి శ్రీ బి. ఎస్ పర్వీరా, ఇరిగేషన్ ఎస్.ఇ. శ్రీ వై.ఏ.సి. చౌధురి, మునిసిపల్ పట్టణాభివృద్ధి సంస్థ, ఇరిగేషన్ శాఖలకు చెందిన పలువురు అధికార్లు వేటి కార్యక్రమంలో పాల్గొన్నారు.

కళాదర్శన్

'నా ఆస్తివి ఎలక్షన్లో ఎలా ఖర్చు పెడతారు ? తోమాత్రం డానికి మీరు నిలబడ్డందేనికి? నేనే నిలబడతాను !'

ఏలూరుకు త్వరలో టెలివిజన్ సౌకర్యం

ఏలూరు, మే 2 : ఏలూరు పౌరులకు మద్రాస్, కలకత్తా, హైదరాబాద్ టెలివిజన్ కేంద్రాల కార్యక్రమాలు స్పష్టంగా చూసే సౌకర్యం త్వరలో కలుగబోతున్నది.

మద్రాసు, కలకత్తా కోయాక్సియల్ లైన్ల ద్వారా టెలివిజన్ కార్యక్రమాలను ప్రసారం చేసి, వాటిని ఏలూరు, విజయవాడ రాజమండ్రి వగైరా పట్టణాలలో ఉన్న రిలేలింక్ స్టేషన్లవద్ద టాప్ చేసి, ఆకాశంలోకి వదులుతారు వాటిని ఆయా పట్టణాలలో ఉన్న టెలివిజన్ రిసీవింగ్ సెట్లు స్వీకరించి స్పష్టంగా ప్రసారం చేసే యని ఇంటర్‌మ్యూనికేషన్స్‌కి చెందిన వో ఉన్నతాధికారి వెల్లడించారు.

ఈ ప్రసార కార్యక్రమాలు కోయాక్సియల్ కేబిల్స్ ద్వారా పంపడానికి అవసరమైన యంత్ర సామగ్రి మద్రాసుకు చేరిందని, సాధ్యమైనంత త్వరలో వీటి అధికారిక ప్రారంభం కాగలదని ఆయన పేర్కొన్నారు [స్వ వి]

ఏలాంగ్‌లో 144 వ సెక్షన్

షిల్లాంగ్, మే 2 • షిల్లాంగ్ సమీపంలోని ఖాసీ కొండల జిల్లా 'అంతటా అయిదుగురు లేక అంతకు మించి ఒక చోట చేరడం, ఆయుధాలు వెంటనుంచోవడాలను నిషేధిస్తూ 144వ సెక్షన్ క్రింద డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు

రేపు షిల్లాంగ్ ఒండ్ సిర్వహించాల్సిన కొందరి ప్రదర్శనం కారణంగా ఈ చర్య తీసుకోబడినట్లు అధికార వర్గాలవారు చెప్పారు

విజయవాడ ఉషోగత

విజయవాడ మే 2:
విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 102 2 డిగ్రీల హీట్ డిగ్రీలు

భారత్, ఇ. ఇ. సి. మధ్య కొత్త ఆర్థిక, వాణిజ్య సహకార ఒప్పందానికి అవకాశం

న్యూఢిల్లీ, మే 2 : భారత, యూరోపియన్ ఆర్థిక సమాజం [యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటీ— ఇ ఇ సి] మధ్య వాణిజ్యం, అభివృద్ధి, సాంకేతిక విజ్ఞానాల రంగాలలో, విస్తృతమైన సహకారాన్ని పెంపొందించుకోవాలనే లక్ష్యంతో ఒక కొత్త వాణిజ్య సహకార ఒప్పందం త్వరలో రూపొందించనున్నది

నేడు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీకీ, భారత పర్యటనకు వచ్చిన ఈ ఇ సి. కమిషన్ అధ్యక్షుడు శ్రీ రాయ్‌జెంకిన్స్ మధ్య జరిగిన 70 నిముషాల సమావేశంలో పరస్పర అభిప్రాయాలు తెలియపరచుకోటంలో, అటువంటి విస్తృత సహకారం ఏర్పరచుకోవలసిన అవసరతపై సాధారణ అంగీకారం వ్యక్తం అయింది.

ఈ కొత్త వాణిజ్య ఆర్థిక సహకార ఒప్పందం గురించిన పని అప్పుడే సాగుతున్నది అటువంటి ఒప్పందం గురించి సంప్రతింపులు జరిపేందుకై, ఇ ఇ సి. మంత్రుల మండలి, ఇ ఇ సి కమిషన్‌కు అధికారం ఇచ్చిందని కూడా, శ్రీమతి ఇందిరాగాంధికి, శ్రీ రాయ్ జెంకిన్స్ తెలియజేశారు.

పారిశ్రామికంగా పెంపొందిన దేశాల నుంచి యితర దేశాలకు, వనరులు బదిలీ కావలసిన ఆవశ్యకతను శ్రీ రాయ్ జెంకిన్స్ గుర్తిస్తూ చమురు ఉత్పత్తి చేయు నట్టి వర్ధమాన దేశాలకు 1980 లో, 80 బిలియన్ డాలరుల మేరకు ఉండే చెల్లింపులలోటును ఎదుర్కోటానికి యీసంవత్సరం ఇక ముందు కూడా, తగిన మేరకు ఆర్థిక సహాయం అందించబడటం సాధ్యం అవుతుందా అనే, సందేహాన్ని వ్యక్తం చేశారు.

ఈ వర్ధమాన దేశాలకు 1978లో, విదేశీ అభివృద్ధి సహాయ పరంగా. అన్ని వనరుల ద్వారా యిమారు 25 బిలియన్ డాలర్లు లభించాయి ఇందులో, చమురు ఎగుమతి చేసే దేశాల సంఘం అందించిన సహాయం కూడా చెరి ఉన్నది అయితే, యింకా ఎంత సహాయం ముఖ్యంగా మిగతా దేశాల నుంచి అందవలసి ఉందో, అర్థం కాగలదని శ్రీ జెంకిన్స్ పేర్కొన్నారు

అంతర్జాతీయ ఆర్థిక సహాయ సంస్థలను అవి మరింత సమగ్రంగా, బహుళ తదాతలుగా వ్యవహరించటానికి వీలుగా అభివృద్ధి చేయవలసిన అవశ్యకతనుకూడా, ఆయన గుర్తించారు.

వ్యవసాయేతర భూముల పన్ను వసూలుపై స్టే

మచిలీపట్నం, మే 2• మచిలీపట్నం మున్సిపాలిటీలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయేతర భూములు పన్ను మందిపు చట్టం 1963 క్రింద వ్యవసాయేతర భూములపై పన్ను [నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ టాక్స్] విధింపు రాజ్యాంగ విరుద్ధం అనీ, చెల్లదనీ, మచిలీపట్నపు సంక్షేమం, రేట్ పేయర్స్ సంఘం తరపున దాఖలు చేయబడిన రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు ప్రవేశ పెట్టుకొని యీ పన్ను వసూలును పరతులకు లోబడి వుండేట్లుగా నిల్వదల చేస్తూ ఉత్తర్వు చేశారు

న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి, న్యాయమూర్తి శ్రీ పున్నయ్యలతో కూడిన ధర్మాసనం యీ రిట్‌ను ప్రవేశ పెట్టకుంటూ, పైన సవాలు చేయబడిన చట్టం అమలును ఎందుకు నిల్వదల చేయరాదు అనే విషయం వివరించాలని ఆదేశిస్తూ, ప్రభుత్వానికి నోటీసులను కూడా జారీ చేశారు

మచిలీపట్నం రేట్ పేయర్స్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఏ ఎస్. రావు, మరో 100 మంది ఇతరులు ప్రాతినిధ్యం వహించారు

పిటిషనరులు అంతా, మచిలిపట్టణం మీలో ఇండ్లు, వాటికి ఆనుకొని వున్న స్థలాల యజమానులు

మచిలీపట్టణంలో పౌరులకు ఇండ్లు వాటికి ఆనుకొని వున్న స్థలాలపై మ్యునిసిపాలిటీ వారు ఆస్తిపన్ను రూపంలోను మళ్ళీ ఇండ్లు ఖాళీ స్థలం కలిపిన స్థలంపై వ్యవసాయేతర భూమి పన్ను రూపంలో రెవిన్యూ శాఖ వారు పన్నులు వసూలు చేసుకొన్నారని, 1963 లో చదరపు గజానికి 1 పైన వంతున వుండిన యీ వ్యవసాయేతర భూమి పన్నును 1974 లో చదరపు మీటర్‌కు 6 పైసలకు పెంచారు అనీ పిటిషనరు తమ రిట్‌లో వాదించారు

రెవిన్యూ అధికారులు నోటీసులు ఏమీ లంపకుండా చేయటం లేదు స్థలాన్ని పెరటిలో కూరగాయలు పెంచటానికి వాడుతున్నారోనండ్ల చెట్లను పెంచటానికి వాడుతున్నారో ఏ విధంగా వుపయోగిస్తున్నారనే విషయతలేదని కూడా పేర్కొనబడింది వినియోగాన్నిబట్టి శిస్తహాయింపు ఇవ్వటం లేదు వసూలు చేసే లక్షలాది ఇంటికి, 100 మీటర్ల స్థలానికి చట్టబద్ధమైన మినహాయింపును అయినా ఇవ్వటం లేదు పైగా ఇటువంటి ఎన్ను ఇతర పరిశీలక సంగతులు గమనించకుండా పాత వాటిలో వసూలు చేయటంలేదని కూడా పిటిషనర్లు పేర్కొన్నారు అందుచేత, మచిలీపట్టణంలోనే యీ ఎన్ను విధింపు,వృతిరేకమైన విషయ చూపడమే అవుతుంది. పైగా యీ మచిలీపట్టణంలో, భూములు సవివర సర్వే జరుగలేదు అంటచేత విధింపు అసరబాత్మనం రాజాలదు అంతే గాక, యీ పన్ను విధింపు దానికి సంబంధించిన డిమాండు, జమాబందీలో, ఆమోదించబడడం జరగటం లేదు కనుక, యీ పన్ను విధింపు అక్రమం, న్యాయ చట్ట వ్యతిరేకం అని కూడా పిటిషన్ పేర్కొన్నది

న్యాయమూర్తులు రిట్‌ను స్వీకరించి, పరతులకు లోబడి వుండేట గా పన్ను వసూలు ఆదేశించాలని స్టే మంజూరు చేశారు

పిటిషనర్ల తరపున న్యాయవాది శ్రీ ఎస్. భక్తవత్సలం వాదించారు

బరోడా కేసులో అప్పీలు: సుప్రీంకోర్టు కొట్టివేత

న్యూఢిల్లీ, మే 2 • బరోడా డైనమేట్ కేసులో తమిళనాడు గవర్నర్ శ్రీ పట్వారీ, మాజీ పరిశ్రమల మంత్రి శ్రీ ఫెర్నాండెజ్, మరి 20మందిపై పెట్టిన కేసుల ఉపసంహరణను నివారాలు చేసూ దాఖలు చేయబడిన అప్పీలును సుప్రీం కోర్టు నేడు కొట్టివేసింది

బరోడా డైనమేట్ కేసులో 22మంది నిందితులపై ఢిల్లీ చీఫ్ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్‌కోర్టులో విచారణలను1977లో జనతా ప్రభుత్వం ఉపసంహరించడాన్ని సవాలు చేసూ తాను దాఖలు చేసుకొన్న రిట్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు రద్దు చేసిన దరిమిలా సుప్రీం కోర్టు న్యాయవాది శ్రీ ఆర్ కె జైన్ సుప్రీం కోర్టు కు అప్పీల్ చేశారు

ఈ కేసులో నిందితులను ప్రభుత్వ అనుమతులను, కీలక స్థావరాలను ధ్వంసం చేయడం ద్వారా ప్రభుత్వాన్ని కూల్చదోయడానికి బెట్ట పన్నినట్టు ఆరోపించబడింది.

న్యాయమూర్తులు వి ఆర్ కృష్ణయ్యర్, బి చిన్నప్పరెడ్డిలో కూడిన సుప్రీం కోర్టు డివిజన్ బెంచి తన తీర్పులో ఇలా పేర్కొన్నది 1) లక్ష్యాల విషయమై ఒకరితో ఒకరు ఏకీభవించాల్సిన పనిలేదు అర్థరహితమైన దవర్నమ్యం, కాచాలని జరిపే విధ్వంసకాండ, అపాయకరమైన ప్రాణాలకు, ప్రజల ఆస్తులకు ముప్పుతెచ్చేటువంటి చర్యలు వల్ల నిజమైన విప్లవం ఎన్నడూ ఆవిర్భవంకాదు ప్రాసిక్యూషన్ నుంచి ఉపసంహరణకు అనుమతి ఘనమైన మంజూరు చేయబడిన ఉత్తర్వు నిందితుల నేరాలు రాజకీయ సంబంధమైనవిగా మారిపోయినది

సాక్ష్యం కొరత కారణంగా మాత్రమే కాక, ప్రజాస్వామ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కూడా ప్రాసిక్యూషన్ వారు ఒక నేరమునుంచి ఉపసంహరించుకోవచ్చునని, సాంఘిక, ఆర్థిక, రాజకీయ ప్రయోజనంతో కూడిన అంశాలు ఈ ప్రజాన్యాయం కిందకు రావచ్చునని కోర్టు పేర్కొన్నది

1977 ఎన్నికలలో పోరాటానికి ఏర్పాటయిన పార్టీ ఏ ప్రయోజనంతో ఏర్పాటు, అయిందో, బరోడా కేసులో కూడా ప్రయోజనం అదేనని, నిరోధ మార్గం మాత్రం కాదని, ఇది చారిత్రకాంశమని కోర్టు అభిప్రాయపడింది.

పెండేకంటి 6న విజయవాడ రాక

విజయవాడ, మే 2 కేంద్ర మంత్రి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య ఈ నెల 6వ తేదీన నర్సాపూర ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడకు బయలుదేరి వస్తున్న సందర్భంగా ఆ ఉదయం 9 30 గంటలకు శాసనసభ్యుడు శ్రీ పోతిన చిన్న అధ్వర్యాన పాత బస్తీలోని హిందూ హైస్కూలులో ఒరిగే కాంగ్రెసు [ఐ] కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు తదనంతరం మధ్యాహ్నం 12 30 గంటలకు కవ్వకాపర్తి క్షేత్రి అన్నసత్రంలో జరిగే ఎన్నికల సేంలో పాల్గొంటారు ఆ రోజు సాయంత్రం 4 30 గంటలకు అతిదేయ సంఘం ఆధ్వర్యాన రైస్ మిల్లర్ల సొసియేషను హాలులో మంత్రి సన్మానం జరుగుతుంది.

బెయిలు దరఖాస్తు విచారణ నిమిత్తం లాల్వానీని నేడు కోర్టులో హాజరు పరచాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 2. శ్రీమతి గాంధిపై కత్తి విసిరిన శ్రీ రామ్‌లాల్వానికి వైద్యుల అనుమతి లభించిన వెంటనే రేపు తమ ముందు బెయిలు దరఖాస్తు విచారణ నిమిత్తం హాజరుపరచవలసిందిగా ఎడిషనల్ చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ ఎస్ ఎం అగర్వాల్ నేడు ఆదేశించారు.

దర్యాప్తు అధికారి కేసు డైరీని, సంఘటనలో ఉపయోగించబడిన కత్తిని కూడా న్యాయస్థానం ముందుంచాలని శ్రీ అగర్వాల్ ఆదేశించారు

శ్రీ లాల్వానీకి గుండె, వూపిరితిత్తులకు వైద్యం చేసేందుకు గాను ఆయనను ఈ సాయంత్రం జి బి పంత్‌ఆసుపత్రికి తరలిస్తారని లోహియా ఆసుపత్రి తాత్కాలిక మెడికల్ సూపరింటెండెంట్ డా. ఆర్ కె కరోలి తెలియజేశారు శ్రీ లాల్వాని ఏప్రిల్ 23 నుండ లోహియా ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు 37 సంవత్సరాల శ్రీ లాల్వాని బరోడాలో జవుళి కార్మికుడు. ఆయన పరిస్థితి సంతృప్తికరమని డా కరోలి అన్నారు

ఆయనను పంత్ ఆసుపత్రికి తరలించాలని ఏడుగురు సభ్యులు గల వైద్యమండలి నిర్ణయించిందని డా. కరోలి చెప్పారు.

సోదరుని మరణాన్ని భరించలేక శాశ్వతంగా కన్నుమూసిన సాధ్వి

నరసరావుపేట, మే 2 శ్రీ కాసు రంగారెడ్డి మరణవార్త తెలియగానే శ్రీ బ్రహ్మానందరెడ్డి దంపతులు, ఆయన సోదరి గద్దె మాణిక్యమ్మ హైదరాబాద్ నుంచి నరసరావుపేట చేరుకున్నారు.

సోదరుని మృతి మాణిక్యమ్మకు తీవ్ర ఆవేదన కలిగించింది కొంత సేపు విలపించిన ఆమె సొమ్మసిల్లిపడిపోయింది అంతే ఆమె ఇక లేవలేదు.

కేంద్ర సహాయంతో పంచాయతీ సమితులలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమం

వచ్చే జూన్ నుంచి అమలు: మంత్రి వెల్లడి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, మే 2 వచ్చే జూన్ నుండి కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్రంలోని 324 పంచాయతి సమితులలోనూ సమగ్ర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం అమలు జరుగుతుందని గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి శ్రీ పరకాల శేషావతారం శుక్రవారం ఉదయం ఇక్కడ సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం సమితికి రు 5 లక్షలు వంతున గ్రాంటు ఇస్తుందనీ, తద్వారా రు 20 లక్షలు విలువగల కార్యక్రమాలు చేపట్టే వీలు ఏర్పడుతుందనీ, 324 సమితులలో కలిపిరు 17 2 కోట్ల పథకాల చేపట్టబడగలవని ఆయన తెలిపారు

ఎన్ ఆర్ రామమూర్తి సంఘం సిఫారసును గురించి రాష్ట్ర భారీ గ్రామీణ పరిశ్రమల మండలి త్వరలో పునర్వ్యవస్థీకరించబడుతుందని శ్రీ శేషావతారం పేర్కొన్నారు పునర్వ్యవస్థీకరణ తరువాత మండలికి గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అధ్యక్షులుగా, ప్రధాన అకౌంట్స్ అధికారి కార్యదర్శిగా ఉండగలరని మంత్రి అన్నారు

భారీ బోర్డులో లోగడ దుర్వినియోగం గురించి సుబ్రహ్మణ్యం సంఘం ప్రభుత్వానికి ఎవరేం అందించిందనీ, దాని పై తదుపరి చర్యలు గైకొనబడుతున్నవనీ మంత్రి తెలిపారు. కొన్నట్లు తనకు ఎలాంటి వర్తమానం అంద లేదని ముఖ్యమంత్రి శ్రీ జమీర్ చెప్పారు.

హైదరాబాద్‌లో భారీ గ్రామీణశిక్షణ సంస్థను ఏర్పాటు చేయవలసిందిగా భారీ కమిషన్‌వారిని, కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించడం జరిగిందనీ, ఆ సంస్థ ఏర్పాటుకు రు. 11 లక్షల ఖర్చు కాగలదని శ్రీ శేషావతారం వివరించారు సంస్థ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. సంస్థలో గ్రామీణ పరిశ్రమలు, భారీ ఉత్పత్తి మొదలైన అరవై అంశాలలో శిక్షణయివ్వబడుతుందనీ, ఎంపిక చేయబడిన అభ్యర్థులకు స్టయిఫండ్ చెల్లించబడుతుందని ఆయన తెలిపారు

క్షామ నివారణ కార్యక్రమాల క్రింద వర్తమాన సంవత రంలో రు. 1140 లక్షలు ఖర్చు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో రు. 570 లక్షలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని ఆయన చెప్పారు.

చిన్న, సన్నకారు రైతుల సహాయ కార్యక్రమాలు, క్షామ నివారణ పథకాల క్రింద రాష్ట్రంలో మొత్తం మీద ఈ ఏడాది రు. 29 75 కోట్లు ఖర్చు కాగలవని శ్రీ శేషావతారం వివరించారు.

తమిళనాడులో 1500 పైగా నామినేషన్లు దాఖలు

మద్రాసు, మే 2 తమిళనాడు శాసన సభకు ఈ నెల జరగనున్న ఎన్నికలకు సంబంధించి డి ఎం కె అధ్యక్షుడు శ్రీ ఎం కరుణానిధి, అఖిలభారత అన్నా డి ఎం కె నాయకుడు శ్రీ ఎం జి రామచంద్రన్ సహా మొత్తం ఎనిమిదిమంది నుండి పైగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు వారుభయులూ మాజీ ముఖ్యమంత్రులు తిరిగి ముఖ్యమంత్రులు కాగోరుతున్నవారు తమిళనాడు శాసన సభలో మొత్తం రెండు వందల ఎనిమిది స్థానాలున్నాయి నామినేషన్ల దాఖలు గడువు నేటితో ముగిసి పోయింది

ప్రముఖ కరుణానిధి సుబ్రమణియన్ అన్నాడిఎంకె నాయకులు ఎం జి రామచంద్రన్ పోటీ చేస్తున్నారు కాగా ఇరువురూ తమ్ముళ్ళ కోసం నుంచి పోటీ చేసిన ఎం జి రామచంద్రన్ అండ్ ఎట్స్, ఎదురై — పశ్చిమం నియోజక వర్గాల నుంచి నామినేషన్లు దాఖలు చేశారు.

మే 6 న నిర్ణయానికి ఏర్పాటు

శ్రీమతి గాంధీపై రు. 16 లక్షల బకాయి కేసు

న్యూఢిల్లీ, మే 2 : మే 6న ఉత్తర్వులు జారీ కావలసిన కేసులలో శ్రీమతి గాంధి నుండి రు. 16 లక్షల వసూలుకు సంబంధించిన కేసు చేర్చుతూ ఢిల్లీ హైకోర్టు డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ ఆర్. కె సేల్ నేడు ఉత్తర్వు చేశారు

1977లో శ్రీమతి గాంధి ఎన్నికల ప్రచారం కోసం వాయుసేన విమానాలు వాడినందుకు గాను ఈ సొమ్ము చెల్లించాలని క్రిందటి డిశంబరులో లోగడ ప్రభుత్వం దావా వేసింది

ఈ దావాల ప్రాసెస్ తుక్కం చెల్లించబడలేదని, అందువల్ల కేసు ముందుకు సాగలేదని, శ్రీ కాల్ తన ఉత్తర్వులో అన్నారు పైగా భారతప్రభుత్వం తరపున ఎవరూ ఈ కేసులో హాజరు కాలేదని కూడా ఆయన అన్నారు

ఈ దావాలో శ్రీమతి గాంధికి సరికొత్త నోటీసు ఇవ్వాలని శ్రీ కాల్ మార్చి 14న ఆదేశించారు.

తుల్కం చెల్లింపబడనందున అసలు నోటీసు ఇవ్వబడలేదని శ్రీ సేల్ అన్నారు. తుల్కా

Andhra Pradesh State Electricity Board

ఆపరేషన్ డివిజన్ - కావలి

టెండరు నోటీసు

ఈ క్రిందగల పనులను చేయుటకై రిజిస్టరైన కాంట్రాక్టర్లనుండి వేరు వేరుగా సీలువేసిన టెండర్లు నిర్ణీత ఫారములో యీ క్రింది సంతకందారుని కార్యాలయంలో తేదీ 12—5—1980 వాడు మ. 3—30 గం. లకు లేదా అంతకుముందుగా చేరునట్లు కోరబడు చున్నది. వచ్చిన టెండర్లు అదేరోజున సా. 4 గం. లకు తెరువబడును.

స్పెసిఫికేషన్ నంబర్లు	పనిపేరు	మనీ వాలు	టెండరు షెడ్యూలు ఖరీదు	కాంట్రాక్టు వలసిన దరావతు
		రు.	రు.	రు.
T.నెం.1/80—81.	ఆర్. ఎస్. జాయింట్స్/ఆర్. సి. సి./పి. ఎస్. సి. రైల్‌పోల్స్ రవాణా చేయుట.	25000	10.50	625
T.నెం.2/80—81.	పెళుసైన పింగాణి రవాణాచేయుట.	25000	10 50	625
T.నెం.3/80—81.	లైన్ పింగాణి రవాణాచేయుట.	25000	10 50	625
T.నెం.4/80—81	సిమెంట్ రవాణాచేయుట.	25000	10 50	625

పై పనులకై నిర్ణయించిన టెండరు షెడ్యూలును డివిజన్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ఆపరేషన్/కావలి వారి కార్యాలయమునుండి ప్రతి టెండరు షెడ్యూలు ఖరీదును డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీరు/ఆపరేషన్/కావలివారి పేర్న డిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లించి తేదీ 12—5—1980 నుండి 9—5—1980 వరకు గల పని దినములందైనా సాయంత్రం 5 వరకు పంపబడును. టెండరు షెడ్యూలు పోస్టు ద్వారా పంపబడదు.

స్పెసిఫికేషన్ ఖరీదు కింద చెల్లించిన పోస్టు ఎట్టి పరిస్థితులయందును తిరిగి చెల్లించబడదు

నిర్ణీత టెండరు షెడ్యూలుపైనుండి టెండరు షెడ్యూళ్ళు అనుచితంగా తిరస్కరింపబడును. టెండరు షెడ్యూళ్ళ జారీకొరకై పంపు దరఖాస్తులతోపాటుగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డునందు రిజిస్టరు కాంట్రాక్టరుగా రిజిస్టరైన నిదర్శనమును జతపర్చవలెను. కేవలము టెండరు షెడ్యూళ్ళ జారీ మాత్రం పరిశీలింపబడదు.

ఏ కారణం తెలియజేయుకనే అందుకొనబడిన ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకుగాను క్రింది సంతకందారు అధికారం రిజర్వుచేసికొని యున్నారు.

(సం) కె. సత్యం,
డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీరు,
ఆపరేషన్ / కావలి.

DIPR No. 298/C4/Advt/80

ప్రకటన

'మనవూరి మారుతి' తెలుగు కలర్ సినిమాకు సంబంధించి శ్రీ జి. శ్రీనివాసరావునకు ఎట్టి బ్రుంధనము చేసుకొనుటకుగాని, సంతకము మరియు అమ్ముకమునకు గానీ ఎట్టిహక్కు లేదని యిందుమూలముగా ప్రకటించడమైనది ఆ సినిమా శ్రీ చేతన చిత్రమారిచే రియబడినది. గాన ఛాగస్తాసులందరూ దస్తందమునై సంతకము చేయనియెడల అది చెల్లదు. ఎవరైనా మా శ్రీనివాసరావులో వ్యవహరించిన వచ్చు కష్టనష్టములకు వారిదే బాధ్యతయగును.

(సం) శ్రీమతి పి సుందరి.

స్కూల్ ఆఫ్ నర్సింగ్

గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, పాండిచ్చేరి

No. GHP/NTS/A 9/80—81 Dt 23—4—1980

ప్రకటన

జన్మతఃగాని, నివాసంచే పాండిచ్చేరి యూనియన్ ప్రాంతానికి మూడు లేక ఎక్కువ సంవత్సరాలు చెందిన సహేతర అభ్యర్థినుల నుండి, 1-7-1980 నుండి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, పాండిచ్చేరికి అనుబంధించబడిన స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో ట్రైనింగ్ పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1] అర్హతలు :— అభ్యర్థినులు ఎస్. ఎస్ ఎల్. సి. లేదా తత్సమానమైనది పాసై కళాశాల విద్యకు అర్హులై యుండవలెను.

2] వయస్సు :— అభ్యర్థినులు 1-7-1965 తర్వాతగాని 1-7-1955 కు ముందుగా గాని పుట్టియుండరాదు.

నిర్ణీత దరఖాస్తు ఫారములు, ఇతర వివరములు స్వయంగా అభ్యర్థన నందజేసి గాని, స్వంత చిరునామా వ్రాసి, 60పైసల స్టాంపులుంటించిన 30 సెమీ. × 12సెం. మీ. సైజు కవరు పంపినగాని ఈ క్రింది సంతకందారుని కార్యాలయము నుండి పొందవచ్చును.

అన్ని వివరముల సక్రమముగా పూర్తి చేయబడిన దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ : 10-6-1980.

మెడికల్ సూపరింటెండెంట్,
గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్,
పాండిచ్చేరి—605001.

---

huda

హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ
సాధనా బిల్డింగ్స్, హైదర్‌గూడ హైదరాబాదు.

చిట్ టెండరు నోటీసు

No. HUDA/DEV/3943/79 Dt 11-4-1980

(ఇది హుడ్కోచే ఆర్థిక సహాయం చేయబడిన పథకం)

(తిరిగి విలువ)

ఈ క్రింద పనులనులుచేయుటకై రిజిస్టరైన కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు ఈ తరువాత పనుల నిర్వహణలో తగిన అనుభవంగల పురుడి ప్రకటించబడిన సంస్థలనుండి ఎల్ ఎస్. కాంట్రాక్టుపై సీలువేసిన టెండర్లను విడిగా ఈ క్రింది సంతకందారునికి ఈ కార్యాలయంలో 21—5—1980 మధ్యాహ్నం 2 30 గంటలకు తీసుకొనబడి అదేరోజు మధ్యాహ్నము 3—00 గంటలకు పై జరిపిన్న టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

వరుస నం.	పనిపేరు	రూపాయలలో ధరావతు పోస్టు	పనిపూర్తికి గడువు
	వనస్థలిపురం వద్ద గృహముల నిర్మాణం [ఎస్. జి. ఓ. ల కాలనీ]		
1.	గ్రూపు I 230 ఎల్ ఐ జి గృహములు	27,650	12 నెలలు
2	గ్రూపు IV 62 ఎల్ ఐ, జి, 112 ఎం. ఐ. జి —1 గృహములు	26,600	—డిటో—
3.	గ్రూపు V 196 ఎల్. ఐ. జి. గృహములు	23,600	డిటో
4.	గ్రూపు IX 180 ఎల్. ఐ. జి. గృహములు	22,100	డిటో
5.	గ్రూపు X 97 ఎల్. ఐ. జి., 30 ఎం ఐ జి —1 గృహములు	16,800	—డిటో—
6	గ్రూపు XI 220 ఎల్ ఐ జి గృహములు	26,500	—డిటో—
7	గ్రూపు XII 66 ఎం. ఐ. జి.—1, 43 ఎం ఐ జి. —2 గృహములు.	20,500	—డిటో—
8.	గ్రూపు XIII 256 ఎల్. ఐ. జి. గృహములు.	30,800	—డిటో—
9.	గ్రూపు XIV 206 ఎల్. ఐ జి. గృహములు.	24,800	—డిటో—

1. టెండరు డాక్యుమెంట్ల సప్లయికొరకు దరఖాస్తులు చీఫ్ ఇంజినీర్, హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదర్‌గూడ, హైదరాబాదు అను చిరునామాకు పంపవలె వాటితో పాటు టెండరు షెడ్యూళ్ళ ఖరీదుకు ఒక్కొక్క గ్రూపునకు రు 106 చొప్పున హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదర్‌గూడ, హైదరాబాద్ పేర్న ఏదేనా షెడ్యూల్ బ్యాంకుపై డిమాండు డ్రాఫ్టు లేదా సాధారణ జతపర్చి పంపి 9—5—1980 నాడు గల అంతకుముందుగా చేరునట్లు పంపవలెను. (టెండరు డాక్యుమెంట్ ఖరీదు ఎటి పరిస్థితులయందు తిరిగి యివ్వబడదు)

2. టెండరు డాక్యుమెంట్లు చీఫ్ ఇంజినీర్‌వారి కార్యాలయము, హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదర్‌గూడ, హైదరాబాదులో 5—5—80 నుండి 16—5—80 వరకు ఏ పని దినమునైనా అమ్మకమునకు అలభ్యమవును.

3. టెండరు పోస్టులు చీఫ్ చైర్మన్, హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ హైదరాబాద్ పేర్న ఏదేని షెడ్యూలు యందు పేర్కొనిన డిమాండు డ్రాఫ్టు రూపంలో రు. 1,00,000 లకు డిమాండు డ్రాఫ్టు రూపంలో అగ్రిమెంటు సమయంలో చెల్లించవలెను

4. ఇతర 30 రోజుల కాలమందు ఒక్కొక్కటి 15 శాతమునకు తగ్గకుండా కాంట్రాక్టు విలువ పెంచిన 1వ తరగతి కాంట్రాక్టర్లు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

5. ఒక సంవత్సరమునందు ఒక్కొక్కటి రు.100 00 లక్షలు లేదా అంతకుమించి విలువైన పనులను నిర్వహించిన అనుభవం గల కాంట్రాక్టరు లేదా సమానమైన అర్హత చూపి లయిటము. టెండరు అప్పివ సంపుకోట్ చేయుటకు కాంట్రాక్టు హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదరాబాదునగర్‌పేర్న ఏదైనా షెడ్యూల్ బ్యాంకునుండి రు. 1,00,000 లకు డిమాండు డ్రాఫ్టు రూపంలో బ్యాంకు గ్యారంటీ ద్వారా చెల్లించవలెను.

6. టెండరు డాక్యుమెంట్లపైనుండి దరఖాస్తులు అనుసరించి రూపొందించి పంపవలెను.

i ప్రయోజకత్వ లేదా ప్రభుత్వ యాజమాన్యం గల సంస్థలతో కాంట్రాక్టులు రిజిస్టర్ చేయబడినట్లు తేలినచో పరిశీలించబడును.

ii గత మూడేండ్లకాలంలో ఆయా ఇంజినీర్ ఇన్‌చార్జి చే సర్టిఫై చేయబడి నిర్వహించిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లచే సర్టిఫై చేసిన జాబితా

iii ప్రస్తుతం నిర్వహిస్తున్న పనుల — యజమాని సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లచే సర్టిఫై చేయబడిన జాబితా.

7. ఏ కారణము తెలియజేయుకనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారము చీఫ్ ఇంజినీరుకు గలదు.

(సం) ఆర్ యస్ మార్తాండం,
చీఫ్ ఇంజినీర్, హుడా.

DIPR No. 322/C4/Advt/80

వార్తాకదంబం

సిద్ధారెడ్డిపల్లెలో వీధిదీపాలకు ప్రారంభోత్సవం

చిత్తూరు, మే 2 : ఇక్కడికి 15 కిలోమీటర్ల దూరంలోని సిద్ధారెడ్డిపల్లెలో వీధిదీపాలను జువుళిశాఖామంత్రి శ్రీ సి దాస్ ప్రారంభోత్సవం చేశారు.

వ్యవసాయ పంపు కోసం వినియోగింపబడే విద్యుత్‌పథకానికి కూడా ఆయన ప్రారంభోత్సవం చేశారు.

చిత్తూరు తాలూకాలో 81 శాతం గ్రామాలకు విద్యుత్ సౌకర్యం ఏర్పడిందనీ, మిగిలిన గ్రామాలు కూడా త్వరలో విద్యుత్ ఏర్పాటు చేయబడుతున్నదని మంత్రి చెప్పారు

మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రయత్నం కృషి చేస్తున్నదని ఆయన అన్నారు

విద్యుత్ వాడకంలో రైతులకు సబ్సిడీ ఇవ్వనలసిందిగా శ్రీ ఎస్ పి వెంకటేశ్వర చౌదరి విజ్ఞప్తి చేశారు

గ్రామాలకు అప్రోచ్‌రోడ్లు నిర్మించవలసిన ఆవశ్యకతను గురించి శాసనసభ్యుడు శ్రీ అర్కుమగం వక్కాణించారు.

ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజినీరు శ్రీ టి. ఎస్. నారాయణాచారి మాట్లాడుతూ 31 సేద్యపు నీటి బావులకు విద్యుత్ సౌకర్యాలు చేసినట్లు చెప్పారు

బి. డి వో. శ్రీ షణ్ముగం తొలుత స్వాగతం పలికారు

పెరుమాళ్ళకుప్పం విద్యుదీకరణ కార్యక్రమానికి కూడా మంత్రి శ్రీ దాస్ ప్రారంభోత్సవం చేశారు

ఈ కార్యక్రమాలను మంజూరుచేసినందుకుకేంద్రప్రభుత్వాన్ని పార్లమెంటుసభ్యుడు శ్రీ ఎస్ పి. చెంగల్రాయనాయుడు అభినందించారు. [స్వ. వి]

నూతన కార్యవర్గం

ఆకివీడు, మే 2 : పశ్చిమగోదావరి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి రంగనాథరాజు, ఉపాధ్యక్షుడుగా శ్రీ యర్రంపెట్టి నాగేశ్వరరావు, కార్యదర్శిగా కేశిరెడ్డి విజయభాస్కరరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ కలిదిండి విశ్వనాథరాజు, కోశాధికారిగా శ్రీ కోమారి సూరపరాజు ఎన్నికైనారు.

ఎన్నికల అధికారిగా శ్రీ ఎం. నరసింహమూర్తి అధ్యక్షత వహించారు. [స్వ. వి]

భూతాదారుల సేవామాసం

రామచంద్రపురం, మే 2 :ఆంధ్ర బ్యాంకు ఉద్యోగుల సంఘం పిలుపు అనుసరించి రామచంద్రపురం తాలూకాలోని అన్ని ఆంధ్రా బ్యాంకు శాఖలు "భూతాదారుల సేవా మాసం" ప్రారంభించబడినట్లు ప్రాంతీయ ఉద్యోగులు సంఘ సభ్యుడు శ్రీ పి. శివప్రసాద్ చెప్పారు ఏప్రిల్ 21 నుండి నెలరోజులు ప్రజలకు బ్యాంకింగ్ వ్యవహారాలనువివరించటం పొదుపులుఅవశ్యకతఉద్బోధించటం వంటిప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించబడుతుందని సంఘ బ్రాంచి ఉద్యోగుల సంఘకార్యదర్శి శ్రీ ఎస్. సీతారామయ్య తెలిపారు.

తాటియాకులపాలెం యాదవ సంఘం

తుని, మే 2 తుని తాలూకా తాటియాకులపాలెం యాదవ సంఘం అధ్యక్షుడుగా శ్రీ మారేటి అప్పారావు ఉపాధ్యక్షుడుగా శ్రీ యనమల అప్పారావు, కార్యదర్శిగా శ్రీ మచ్చెర్ల అప్పారావు, సహాయ కార్యదర్శిగా శ్రీ కొయ్యపంపయ్య, కోశాధికారిగా శ్రీ యనమల సత్యనారాయణ సహాయ కోశాధికారిగా శ్రీ యనమల అప్పారావు, కార్యవర్గ సభ్యులుగా శ్రీ సేవాల అప్పారావు, శ్రీ ఎ. అప్పారావు, శ్రీ యాదాం నాగరాజు ఎన్నుకోబడ్డారు.

బాపన్న కాలధర్మం

అత్తిలి, మే 2 : పి. సి. సి. మాజీ సభ్యులు అత్తిలి మాజీ సర్పంచ్ శ్రీ వైట్ల బాపన్న ఏప్రిల్ 23 ఉదయం స్వగృహములో గుండెపోటువల్ల వ్యక్తిచెందారు. ఆయన వయస్సు 57.

ఆయన మృతికి సంతాప సూచకంగా పాక్షికంగా దుకాణాలు మూసివేశారు.

మ్యూట్స్ సినిమా ప్రదర్శనలను నిలిపివేశారు.

శ్రీ బాపన్న అంత్యక్రియలకుశాసనసభ్యులు శ్రీ ఇందుమూరి రామకృష్ణరాజు, శ్రీ కలిదిండి విజయనరసింహరాజు, శాసనమండలి సభ్యులు అల్లూరి బాసిరెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ అల్లూరి సుభాష్‌చంద్రబోస్ ప్రభృతులు హాజరయినారు.

శ్రీ బాపన్నకు తల్లి, ఎలుగురు కుమారులు వున్నారు.

రజనీఅభివృద్ధిసంఘ కార్యవర్గం

రామచంద్రపురం, మే 2 : రామచంద్రపురం పురపాలక సంఘపరిధిలో సంఘం కార్యవర్గ ఎన్నికలు ఎన్నికల అధికారి సంఘ పేర్న ప్రకటించబడినట్లు అధ్యక్షులు శ్రీ బాపనాథ్ శ్రీ బాపనాథ్ ఎన్నికయినారు. ఉపాధ్యక్షులుగా, శ్రీ కర్రి సత్యనారాయణ, శ్రీ గాదంశెట్టి సూర్య, కార్యదర్శిగా, శ్రీ కలిదిండి వెంకట కోశాధికారిగా, మిట్టపల్లి అయ్యాయి ఎన్నికయినారు చూపిన నారాయణ, కార్యదర్శి, కార్యదర్శి సుబ్బారావు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయారు.

చెరుకుపల్లిలో హోనిమన్ జయంతి

చెరుకుపల్లి, మే 2 . హోమియోపతి నిర్మాత డాక్టర్ శామ్యూల్ హానిమన్ 225వ జన్మదినోత్సవం, స్థానిక ఫ్రెండ్స్ లకా డమీ ఆఫ్ హోమియోపతీ 10వ వార్షికోత్సవం కావూరు జూనియరు వికాశాల ఎన్నిసార్ శ్రీ యు.పి.కృష్ణారావు అధ్యక్షతన జరిగాయి.

డాక్టర్ హానిమన్ చిత్రపటాన్ని శ్రీమతి బి. కుసుమ శ్రీహరి ఆవిష్కరించారు

హోమియోపతి విశిష్టతను గురించి శ్రీ బి. శ్రీహరి, శ్రీ టి ఏ సుబ్బారావు, శ్రీ కె గణపతి రావు ప్రసంగించారు

శ్రీ కె. వి. ఎస్ డి. ప్రసాద్ వందన సమర్పణ చేశారు

శ్రీ పి హెచ్. గోపాలకృష్ణమూర్తి జనగణమన పాడారు.

తణుకు బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

తణుకు, మే 2 : తణుకు పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవం శ్రీ జి వెంకటయ్య [తణుకు గవర్నమెంటు కళాశాల ప్రిన్సిపాల్] అధ్యక్షతన జరిగింది. శ్రీ జి. వి. పట్టాభిరావు, [ప్రిన్సిపాల్, పాలిటెక్నిక్] ముఖ్య అతిథిగా విచ్చేశారు పోలీస్ పనస్పెక్టరు శ్రీ ఎం ఎలరామకృష్ణ బహుమతి ప్రదానం చేశారు. గత సం ల కంటె ఈసం. రం మరికొన్ని స్కాలరు షిప్పులను,నెలకొల్పిన ఉదారులకు శ్రీ . ఎస్ కృష్ణారావుగారి కుమారుడు డా ఎ. ఎస్. సి. రావు శ్రీ వేమూరి శ్రీనివాసరావుగారి కుమార్తె శ్రీ వి రామేశం గార్లను సలువురు శాఖించారు.

వాకలిపూడి బెస్తవారికి నైలాన్‌దారం పంపిణీ

కాకినాడ, మే 2 : వాకలపూడి గ్రామంలో మత్స్య పారిశ్రామికులకు రు 85,000ల విలువచేసే నైలాన్‌దారం, రాష్ట్రాధ్యక్షులు తూర్పు గోదావరి జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. నారాయణన్ పంచి పెట్టారు. ఇందులో చిన్నతరహా రైతుల అభివృద్ధి సంస్థవారు సబ్సిడీ క్రింద రు 28,300 ఇవ్వగా, మిగతా సొమ్ము ఇండియన్ నావల్ స్టోర్స్ బ్యాంకు సహాయం చేసింది నావలకు అమర్చుకొనేమోటార్లను [ఒక్కొక్కటి రు 9000 ఖరీదు చేసేది] ఆరు రు మత్స్య పారిశ్రామికులకు మంజూరు ఉత్తరాలను కలెక్టరు అంద చేశారు. ఇందులో ఎస్ సి ఎస్ డి. ఏ. సబ్సిడీ రు. 3000 మంది. పాడి పశువులు కొనుక్కునేందుకు 12గురు వెనుకబడిన తరగతుల వారికి ఒక్కొక్కరికి రు 1500 చొప్పున మంజూరు ఉత్తరాలు కూడ కలెక్టరు పంచారు. తూర్పుగోదావరి జిల్లాలో రు 60 లక్షల ఋణాలు బ్యాంకులచే యివ్వబడినట్లు ఎస్ ఎస్. డి. ఏ. ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ ఎస్ బాలగురుసాదన్ చెప్పారు. శ్రీ కె కామేశ్వరరావు [వోనర్టిస్ బాంకు మేనేజరు] శ్రీ గింజల సింహాద్రిరాజు కూడ ప్రసంగించారు.

వివాహాలు

కాకినాడ, మే 2 : ఆంధ్ర పాలిటెక్నిక్ కాలేజీ లెకరర్ శ్రీ మాత్తా సర్వారాయుడు తమ మూడవ కుమార్తె చి.సౌ. శైలజకు మద్రాసు నాన్నవ్యులు శ్రీ సుంకు యిబ్బలక్ష్మయ్య జ్యేష్ఠ పుత్రుడు చి విశ్వనాథగుప్త కు ఏప్రిల్ 23 ఉదయం వెంకటరత్నాపురంలో వారి స్వంత భవనములో వైభవంగా వివాహం జరిపించారు. [స్వ. వి]

* * *

శ్రీ పాతరాజు సీతావతి రావు తన ప్రథమ కుమార్తె ఎ. ఎస్. వి. ఎస్. డి. బాల పద్మావతీదేవిని చి. రామకృష్ణారావుకు యిచ్చి 20వ తేదీ ఉదయము కాకినాడ అన్నదాన సమాజం హాలులో అతి వైభవముగా వివాహ మహోత్సవము జరిపించారు. అనేకమంది అధికారులు అనధికారులు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి చందన తాంబూలములను స్వీకరించిరి.

* * *

కాకినాడ, మే 2 : తూర్పు గోదావరి జిల్లా, పరిషత్ కార్యదర్శి శ్రీ కలా వెంకటరావు తన కనిష్ఠ కుమార్తె చి. ఎస్. సుబ్బలక్ష్మిని శ్రీ తనపర్తి రామలింగేశ్వరరావుగారి తృతీయ పుత్రుడు చి. రామమూర్తి కార్యుడరావుకు యిచ్చి రామారావు పేటలోని జిల్లా పరిషత్ మధ్దిరాల భవనములో 18వ తేదీ రాత్రి అతి వైభవముగా వివాహ మహోత్సవము జరిపించారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. నారాయణన్, జాయింట్ కలెక్టరు శ్రీ అమితా బట్టాచార్య, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. బి సి. పట్టాభి రామారావు [భమరాంబ మల్లికార్జున దేవస్థానం శ్రీశైలం ట్రస్టు బోర్డు చైర్మన్ శ్రీ ఎస్. టి ఎ. టి కె. సత్యనారాయణరావు[ద్రయనిధి బోర్డు చైర్మన్ శాసనసభ్యులు శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు, శాసనమండలి శ్రీయుతులు ముద్రగడ పద్మనాభం, కె ఎ. సిద్దారెడ్డి. మోపిదేవి రావు ఎర్. రామలింగరాజు, వట్రి సద్మరాజు, పిల్లి అప్పారావు, వరంగల్లు పురపాలక సంఘ ప్రత్యేకాధికారి శ్రీ యిళ్ళ వెంకటరావు, ఎస్పీయిజ కమిషనరు శ్రీ వి. నారాయణరావులతో సహా అనేకమంది అధికారులు, అనధికారులు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. చందన తాంబూలములు స్వీకరించారు.

పంచాయతీరాజ్ శాఖామాత్యులు శ్రీ ఎం. బాగారెడ్డి గిరిజన సంక్షేమ శాఖామాత్యులు శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు, సాంకేతిక శాఖామాత్యులు శ్రీ టి. హయగ్రీవాచారి తూ. గో. జిల్లా గ్రంథాలయసంస్థ అధ్యక్షులు శ్రీ కె. వి. కొండలరావుతో సహా అనేకమంది తమ శుభాకాంక్షలు తంతుల ద్వారా తెలియజేసిరి.

భారత ప్రభుత్వము

వ్యవసాయ యంత్రముల మరామత్తులు మరియు విర్వహణలో గ్రామీణ ప్రజలకు గల ప్రత్యేక కోర్సునందు ప్రవేశము

కోర్సు ప్రారంభించు తేది: 15 జూలై 1980

1) భారత ప్రభుత్వము, ట్రాక్టర్ ట్రయినింగ్ అండ్ టెస్టింగ్ స్టేషన్ ట్రాక్టర్‌నగర్ బర్నీ (మ ప్ర) 46445 జిల్లా— సెహోర్ (మధ్యప్రదేశ్)

2) భారత ప్రభుత్వము ట్రాక్టర్ ట్రయినింగ్ సెంటర్, పిడ్రోల్—125001 (హర్యానా)

వ్యవసాయ యంత్రములను వ్యవహరించుట, మరామత్తులుచేయుట, మరియు అద్దె చెల్లింపుటద్వారా వ్యయంఆదాయ పొందుటకై గ్రామీణ ప్రాంత యువతీ/యువకులకు సరియైన, నష్టపరిమైన పరిజ్ఞానము మరియు ప్రత్యక్ష శిక్షణ మరియు సమాజంలో వారు పాల్గొనుటకు ఉపయోగించు యంత్రాలు మరియు పరికరాల్లో లేదా ఎంపుకున్న ప్రదేశాల్లో ప్రాథమిక పరిశుభ్రతల పరిరక్షణల పవర్ టిల్లర్లు, ట్రాక్టర్లు అభివృద్ధి పరిచిన వ మట్టి పనిముట్లు మరియు ఉపయోగించుటలో శిక్షణకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఈ కోర్సుయొక్క కాలపరిమితి 4 నెలలు. శ్రమయుక్తం ఇది పూర్తి సంపూర్ణ ప్రాక్టికల్ శిక్షణ ద్వారా నేర్పబడును.

ప్రవేశమునకు అర్హతలు:

1. గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న వారుమాత్రమే అర్హులు.
2. ఎటువంటి విద్యార్హతలు నిర్ణయించబడలేదు అయినప్పటికీ అభ్యర్థులు హిందీగాని లేదా ఇంగ్లీషుగాని చదువుట వ్రాయుట మరియు అర్థం చేసికొనగల్గి వుండాలి.
3. వయస్సు 18 మరియు 40 యేండ్ల మధ్య వుండాలి.
4. షెడూలు నం/షెడూలుతెగలవారికై 20 శాతం సీట్లు కేటాయించబడినవి.
5. నిరుద్యోగులకు లేదా భూమిలేని ఉద్యోగులకు చిన్న తరహ మరియు సన్నా తరహ భూమి గలిగిన కుటుంబాలకు చెందినవారికి ప్రాధాన్యతలు మరియు యువతులు పంపబడ్డారు అనుభవంగల వారికి పెద్ద ప్రాధాన్యత యివ్వబడును.
6. శిక్షణపొందిన వ్యక్తులు వ్యవసాయ యంత్రముల మరామత్తులు మరియు యువాన్నిట్లను అద్దెకిస్తూ కై సహకారపడు రిజిస్టరైన సంఘాలు సంఘాలచే పరిపాలింపబడిన ఆభరాలు ప్రాధాన్యత యివ్వబడును.

దరఖాస్తు ఫారములు:

దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టుసులను ప్రవేశమునకోరుకై సెంటర్ యొక్క డైరెక్టర్లనుండి రు. 3 లను మనియార్డరు ద్వారా లేదా జమ చేయబడిన సొమ్ము లు అర్థ్యులు మాత్రమే చెల్లించి పొందవచ్చును.

ఈ విషయంలో పంపు ఆభరణలు లేదా 20 మే 1980 వాటికి పంపవలెను. భర్తీ చేసిన దరఖాస్తులు అందుకొనబడు ఆఖరు తేది 30 మే 1980.

స్థలంసంబంధం — స్థానికం— ఆలస్యమైన ప్రతిపాదించబడిన ఆభరణ లకు పోవు పంపించి ఆభరణ కి నెలకు రు. 70 నెలవారి స్థలంసంబంధం యివ్వబడును.

పనితి —పనులుసంబంధం ఉచితంగా పనితి కల్పించబడును.

davp 539 (12)/80

వ్యవసాయమార్కెట్ కమిటీ కార్యాలయం పుంగనూరు

ఆర్. సి. నెం. 265/80. తేది 24—4—1980

టెండరు నోటీసు

ఈ క్రింద పేర్కొనబడిన పనులకు పి. డబ్ల్యు. డి ఆర్ అండ్ బి జిల్లా పరిషత్, మునిసిపాలిటీలలో నమోదుకాబడిన కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లను సెక్రటరీ అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి పుంగనూరువారిచే 19—5—80 తేది సాయంత్రం 3 గం. ల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 3—45 గంటల కు టెండర్లు లేక వారిచే అవసరమైన సిద్ధాంతి పొందిన ఏజెంట్లు సమక్షమున కమిటి చైర్మన్‌గారిచే టెండర్లు పరిశీలించబడును.

వరుస నెం.	పనివివరములు	అంచనా మొత్తం	దరావతు పోస్టు	సేల్సు టాక్సు	పనిపూర్తి చేయవలసిన కాలము	టెండరు షెడ్యూలు ఖరీదు	కంట్రాక్టు స్థితి
		రు.	రు.	రు.	జూలై 31 వ తేది	రు.	
1.	గోడౌనుల నిర్మాణము. (100 ×40)	68000	1700	1.20	30		ఎల్.ఎస్
2.	తూనికల షెడు నిర్మించుట. (100 ×40)	30000	750	1.20	—డిటో—	30	ఎల్.ఎస్
3.	వోపన్ ప్లాటు ఫారము నిర్మాణము. (100 ×40)	29000	725	1.20	—డిటో—	30	ఎల్.ఎస్
4.	గోడౌనులకు గ్రిల్సు సప్లై చేయుట మరియు బిగించుట.	—	875	1.20	—డిటో—	30	ఎల్.ఎస్
5.	తూకము షెడునకు గ్రిల్సులు సప్లై చేసి బిగించుట	—	1250	1 20	—డిటో—	30	ఎల్.ఎస్

1. యార్డు ఫారములకొరకు దరఖాస్తులు కార్యదర్శి అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి, పుంగనూరు నందు 9—5—80 తేది సాయంత్రం 5 గం. లోపల పంపవలెను. తర్వాతవచ్చిన దరఖాస్తులు స్వీకరింపబడవు.
2. టెండరు ఫారము ఖరీదు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి, పుంగనూరునందు నగదు రూపమున చెల్లించి 10—5—80 నుండి 15—5—80 లోపుగా కమిటి పనిచేయు సమయములో టెండరు ఫారములను పొందవచ్చును.
3. టెండరు షెడూలు కు పంపు దరఖాస్తులోనే సేల్సు టాక్సు చెల్లించినవిలేవా వారిదాం టెండరు షెడ్యూలు ఖరీదు కట్టిన రసీదు జతపరచవలెను.
4. యార్డు పోర్టు వ్యవసాయ మార్కెట్టు కమిటి కార్యాలయము, పుంగనూరునందు గ్రామీణ పనీయము టెండరులోలిపి ఇన్‌కమ్ టాక్సు లైసెన్సు సర్టిఫికేటు మరియు కంట్రాక్టరు రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు జతపరచవలయును. లేనిచో టెండర్లు నిరాకరించబడును.
5. టెండర్లు సీలువేయుండి మరియు టెండరుదారుపేరు చిరునామా కలిగి యుండి కార్యదర్శి అగ్రికల్చరల్ మార్కెటు కమిటీవారి పేరుతో పంపవలెను.
6. టెండరు పెట్టిన టెండరుదారుని దరావతు కమిటీయందే వుంచుకొనబడును వాటిపై వడ్డీ యివ్వబడదు.
7. టెండరుదారుడు టెండరు నిరాకరించుట సమయమున అవసరమైనచో సెక్యూరిటీ డిపాజిట్టు కట్టవలెను.
8. అతనికి వ్రాతమూలకముగా తెలిపినదేకి అగ్రిమెంటుచేయుటకొరకు తగిన స్టాంపులతో అతని కమిటీ కార్యాలయమునందు తప్పనిసరిగా పనులు కాలయిన 3. పై నిబంధనలను పాటించని టెండరుదారుల టెండర్లను నిరాకరించబడును.
9. టెండరులందు పెట్టిన సూరణ పుంగనూరు వ్యవసాయమార్కెటు కమిటీ కేంద్ర కార్యాలయము పుంగనూరులోనుండు తమ సమ్మతిని తెలిపి వ్రాతలలో సంతకాలుచేసి అగ్రిమెంటుపూర్తిచేయుకలెను. అట్లు చేయనియెడల వారు కట్టిన దరావతు సొమ్ము ఎటువంటి ఎరియింపులేకుండా వాపసు యివ్వబడదు.
10. ఏ కారణములేకుండా ఏ ఒక టెండరునాని లేక అన్ని టెండర్లను గాని అవసరమైనచో కుదిస లేక నిరాకరించుటకును పుంగనూరు వ్యవసాయమార్కెటు కమిటీ చైర్మన్‌వారు అర్హులు కలిగియున్నారు.

(సం) వై. పి. రామిరెడ్డి,
అధ్యక్షులు,
వ్యవసాయమార్కెటుకమిటి,
పుంగనూరు.

(సం) పి. రఘునాథ్,
కార్యదర్శి
వ్యవసాయ మార్కెటు కమి

లండన్‌లోని ఇరాన్ ఎంబెసీపై దాడి

లండన్ మే 2 : ఆయుధాలు ధరించిన కొందరు వ్యక్తులు మొన్న మధ్యాహ్నం కేంద్ర లండన్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంపై దాడిచేసి, కార్యాలయం ద్వారంవద్ద కాపలా కాస్తున్న పోలీసును బందీగా పట్టుకున్న అనంతరం సాయుధ పోలీసులు రాయబార కార్యాలయాన్నిచుట్టుముట్టారు.

లోపల రెండుబాంబుల్ని కాల్చబడినట్టు తొలివార్తలు తెలిపాయి. అయితే ప్రాణ నష్టం జరిగిందో లేదో తెలియరాలేదు.

దాడి జరిపినది నుగ్గురు వ్యక్తులు. వారు ఇరానీలని చెప్పబడుతున్నది. బ్రిటన్ విడిచి పోవడానికి తమకు విమానం కావాలని వారు కోరినట్లు తెలియవచ్చింది రాయబార కార్యాలయం లోపల సుమారు ఇరవయి మంది ఉన్నారు. లోపల పోలీసులోబాటు ఇరవయి మందిని ఆ ముగ్గురు ఇరానీలు బందీలుగా వుంచినట్లు కనిపిస్తున్నది.

బందీలుగా పట్టుకోబడిన వారిని విడిపించడానికి ప్రయత్నం జరిగితే బందీలను చంపివేసి భవనాన్ని పేల్చి వేస్తామని దాడి చేసిన దుండగులలో ఒకరు ఫ్రాన్స్ వార్తా సంస్థకు టెలిఫోన్‌లో తెలియజేశారు.

మొదట ఇరవయి ఒక్క మందిని బందీలుగా పట్టుకోవడం జరిగినప్పటికీ ఒక మహిళను ఆ తరువాత వదిలి వేయడం జరిగింది.

ఇరాన్ నైఋతి ప్రాంతంలో 91మంది రాజకీయ ఖైదీలను ఇరవయినాలుగు గంటలలో విడుదల చేయాలని దాడి జరిపిన వారు ఖండితంగా కోరినట్లు తెలుస్తున్నది.

వెంకటగిరి వద్ద రైలు పట్టాలపై విద్యార్థి శవం

వెంకటగిరి, మే 2 : వెంకటగిరి రైల్వే స్టేషన్ అవుటర్ సిగ్నల్ నమీపంలో రైలు పట్టాలపై శుక్రవారం ఉదయం ఒక బాలునిశవం కనుగొనబడింది.

బాలుని పేరు వెంకట శేషయ్య అని, ఇతడు వెంకటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్ చదువుతున్నాడని తెలిసింది. ఈ బాలుని మూరు సోదరుడు అదే కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్నాడు.

విద్యార్థి సైకిల్‌పై వస్తూ, తెలివి తేటలు కలవాడని పైగా రు. 750 మెరిట్ స్కాలర్ షిప్ కూడా వస్తోంది.

విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని భావిస్తున్నారు అయితే ఆత్మహత్యకు కారణం తెలియలేదు. రైల్వేపోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. [స్వ.వి.]

ఫినండ్ అధ్యక్షునికి నెహెన్ బహుమతి

హెల్సింకీ, మే 2 : దేశాల మధ్య శాంతికి దోహదం చేసినందుకు ఫిన్లండ్ అధ్యక్షుడు కెక్కోనెన్‌కు అంతర్జాతీయ లెనిన్ బహుమతి యివ్వబడినట్లు మాస్కో ప్రకటించబడింది.

82 నాటికి రాష్ట్రంలో అన్ని గ్రామాలకు బస్సు

హైదరాబాద్, మే 2 : ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని గ్రామాలలో 1982 మార్చినాటికి బస్సు సర్వీసు సదుపాయం సమకూరుతుంది.

ఏలూరు జట్ల కార్మికులసమ్మె

[స్వకీయ విలేకరి]

ఏలూరు, మే 2 : ఇక్కడ మెయిన్ బజారులో హోల్‌సేల్ కొట్ల ఎదుట బెల్లం చింతపండు, అవరాలు, నూనె వగైరా సరకులను లారీలకు ఎగుమతి, దిగుమతి, కాంటాలు, కొనుగోలు దార్లకు తమ లాగుడు బండ్ల మీద సరుకు చేరవేసే 250 మంది జట్ల కార్మికులు, తమ కూలి రేటును రూపాయికి 60 పైసలు పెంచాలని రాత్రి 8 గంటల తర్వాత, జాతీయ సెలవులు, ఆదివారములకు రెట్టింపు కూలీ ఇవ్వాలని వర్తకులను కోరుతూ 26వతేదీ అర్ధరాత్రి నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

సంఘాధ్యక్షుడు శ్రీ కుంచె అప్పారావు, కార్యదర్శి శ్రీ పి. కొండయ్య నాయకత్వంలో ఈ సమ్మె జరుగుతున్నది.

కార్మిక సంఘం విడుదల చేసిన వో ప్రటనలో, వర్తక సంఘం వారితో, తమ సంఘం 1977సెప్టెంబరులో కూలీ రేట్లు పెంపుదల చేస్తూ కుదుర్చుకున్న రెండు సంవత్సరాల ఒప్పందం 79సెప్టెంబరులో అయిపోయిందని అందుచేత తిరిగి కూలీ రేటు పెంచమని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, పెడ చెవిన పెట్టారు అసిస్టెంట్ లేబరు ఆఫీసరు వారి సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశాలకు రాకుండా వర్తకులు తప్పించుకుంటున్నారని, కాలయాపన చేస్తున్నారని ఇక వేరే గత్యంతరం లేక సమ్మెకు దిగినట్లు వారు పేర్కొన్నారు.

ఈ సమ్మె వో ప్రక్క ఇలా జరుగుతుండగా, కొందరు వర్తకులు హెచ్చు కూలీ ఇస్తామన్న కారణంగా దాదాపు 20 మంది తమ లాగుడు బండ్ల మీద సరుకులు చేర వేస్తూనే వున్నారు. అంతేగాక రిక్షా కార్మికుల సహాయంతో కొనుగోలుదార్లు తమ సరుకుల్ని తీసుకుపోతున్నారు. ఈ కారణంగా హోల్‌సేల్ వ్యాపారంలో ఎలాంటి విఘాతం ఏర్పడలేదు.

గత వారంరోజులుగా ఇక్కడ 400 మంది రైస్ మిల్లు కార్మికులు జరుపుతున్న నిరవధిక సమ్మె, ఎలాంటి పరిష్కారం కుదరక పోవడంతో, ఇంకా కొనసాగుతూనే ఉన్నది.

—:o:—

పాము పుట్టలో ఏడు జంతువు

నెల్లూరు, మే 2 : నెల్లూరు జిల్లా మూడు మైళ్ళ దూరంలోని పాతిరెడ్డిపాళెం వద్ద ఒక పాముపుట్టలో వింత జంతువు ఒకటి ఇటీవల కనుగొనబడింది.

ఈ జంతువు పాముతో సహజీవనం గడిపింది. మార్దానికి జంతువు మొసలి నలె ఉంది.

జంతువు చర్మంపై గవ్వలను పోలిన పొలుసు ఉంది. పొడవైన గోళ్ళున్నాయి. పాములాగా చుట్టచుట్టుకుంటుంది ఈ జంతువు. ఆ సమయంలో చూసే అది ఒక రాయిలాకనిపిస్తుంది.

ఈ జంతువు చెద పురుగులను తింటుందని స్థానిక డాక్టరు ఒకరు చెప్పారు.

ఇది విష జంతువని స్థానికులంటున్నారు.

ఇండ్ల రంగయ్య అనే గిరిజనుడు పాము కోసం పుట్ట త్రవ్వగా పాము బైట పడింది. దానిని చంపి వేసే పుట్టలోనికి త్రవ్వగా ఈ వింత జంతువు బయటపడింది.

చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ఈ వింత జంతువును తిలకించడానికి తండోప తండాలుగా వస్తున్నారు జంతువును హైదరాబాద్ జంతు ప్రదర్శనశాలకు పంపిస్తారని తెలియవచ్చింది. స్వ. వి.

పుత్తూరు ప్రాంతంలో చేనేత పరిశ్రమ ప్రగతి

తిరుపతి, మే 2 : చిత్తూరు జిల్లా పుత్తూరులో సాంద్ర చేనేత అభివృద్ధి ప్రాజెక్టును అమలు చేయ [illegible] పుత్తూరు కు 2[illegible] వెళ్ళి పరిధిలో ఆధునిక మగ్గాలను యోగించే చేనేత కార్మికు[illegible]పూర్వం కూ[illegible] రెట్టింపు ధనం గడిస్తున్నారు.

వారు ప్రస్తుతం కనీసం నెలకు 300 రూపాయలు సంపాదిస్తున్నారు.కొందరు రు. 600 దాకా ఆర్జిస్తున్నారు.

ఈ ప్రాజెక్టు వల్ల 3వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించింది. ప్రాజెక్టు ప్రాంతంలోని చేనేత కార్మికులు ప్రత్యేక అర్హతపై [illegible]గుమతి వస్త్రాలను తయారు చేస్తున్నారు.

శ్రీ ఎస్ ఎస్. జార్జి నాయకత్వంలో ప్రపంచ బ్యాంకి బృందం యిటీవల ఈ ప్రాజెక్టును సందర్శించి, ఇక్కడి పని తీరుపట్ల సంతృప్తి వ్యక్త చేశారు.

ఆంధ్రప్రదేశ్ చేనే డైరెక్టర్ శ్రీ బి. [illegible] రెడ్డి బృందానికి ప్రాజెక్టు చూపించారు.

పుత్తూరు ప్రాంతం చేనేత కార్మికులకు మరింత ఆర్థిక సహాయం చేసే విషయాన్ని ఈ బృందం పరిశీలిస్తుంది. ఇతర ప్రాంతాలకు కూడా ఈ ప్రాజెక్టును విస్తరించేందుకు పరిశీలన జరుగుతుంది.

1977 నుండి దాదాపు 1300 మగ్గాలను ఆధునికకరించడం జరిగింది

ఇంతే గాక పుత్తూరులో ధునికమైన అద్దకపు కేంద్రం కూడా నెలకొల్పబడింది. ఇక్కడ రోజుకు 2 [illegible] రంగు వేయవచ్చు.

పుత్తూరు, పుదుపేటలో రం[illegible] చేనేత కార్మిక జ్ఞాన కేంద్రాలు స్థాపించబడ్డాయి.

రావూరు సమితిలో గిరిజన సంక్షేమం

వెంకటగిరి, మే 2 : నెల్లూరుజిల్లా రావూరు పంచాయతీ సమితి ప్రాథమిక మాధ్యమిక పాఠశాలలోని 302 మంది గిరిజన విద్యార్థులకు, 220 మందిగిరిజన విద్యార్థినులకు దుస్తులు సంపిణీ చేయబడినవని, 873 మంది గిరిజన విద్యార్థులకు పాఠ్య పుస్తకములు, నోటు పుస్తకములు యివ్వబడినవని, 24 కేంద్రాలలో పిల్లలకు పిష్టికాహారం అందజేయబడినదని బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు, శ్రీ కె. సుబ్బారెడ్డి తెలియ చేశారు. [స్వ.వి]

అస్సాం సమస్య పరిష్కారానికి రౌండ్ టేబుల్ సభ : జ్యోతిబాసు సూచన

న్యూఢిల్లీ, మే 2: అస్సాం సమస్యకు పరిష్కారాన్ని కనుగొనుటకు, రాజకీయ పార్టీల రౌండు టేబిల్ సమావేశం ఏర్పాటు చేయాలని,మొన్న ఎన్నిక బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కోరారు.

విద్యార్థి నాయకులతో సంభాషణలు జరపటానికి కొత్తగా మళ్ళీ ప్రయత్నం జరగాలని శ్రీ జ్యోతిబాసు, ప్రధానమంత్రికి సూచించారు

ఆసుమ్ మొన్న ఉదయం, విమానంలో అక్కడకు వచ్చి తిరిగి కలకత్తాకు విమానంలో అయిదు దేశాలోగా, శ్రీమతి గాంధిని కలుసుకొని 30 నిమిషాలు సేపు సంభాషణలు జరిపారు.

కలకత్తా లోగి బయలుదేరే ముందు శ్రీ బసు, విలేకరి ప్రతినిధులతో మాట్లాడుతూ, అస్సాం ఉద్యమం [illegible] తమకు సహకరించుటకు [illegible] ఏర్పడిన సమస్యకు పరిష్కారం [illegible] కొనవచ్చునని శ్రీ జ్యోతిబాసు సూచించారు.

కందుకూరి, బళ్ళారి రాఘవులకు జోహార్లు

అమలాపురం, మే 2 : నవయుగ వైతాళికులు శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు 132వ జయంతి సభ ఇటీవల కాకినాడ కేంద్రంగా ఏర్పడిన [illegible] సత్కారం ఏర్పాటు జరిగింది. [illegible] శ్రీనివాసమూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు వంగవీటి రంగారావు, [illegible] సత్యనారాయణరావు ప్రభృతులు ప్రసంగించారు. [illegible] ప్రస్తుతమూ [illegible] ఇంగ్లీషు పాడ్డ్ లదర్శకులు [illegible] కానీకి కందుకూరి వారిసేవ [illegible] పాలిటీ అధికారులను కోరారు.

సభకు ముందు ఎన్నికల రద్దుల సమయ స్ఫూర్తిగల శ్రీ బళ్ళారి రాఘవాచారి 36వ వర్ధంతి సభ జరిగింది ప్రముఖ విద్వాంసుడు శ్రీ చిట్టిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ శ్రీనివాసమూర్తి, బి. సత్యనారాయణ, కృష్ణమూర్తి బళ్ళారి రాఘవగారి కళా ప్రతిభను ప్రశంసిస్తూ జోహార్లు అర్పించారు.

లండన్‌లో ఇరాన్ బందీలకు హాని జరిగితే ప్రతీకారచర్య : బనిసదర్

టెహరాన్, మే 2 లండన్‌లోని ఇరాన్ రాయబారకార్యాలయంలో బందీలుగా ఉంచిన 19 మందిని చంపివేసినా తమకు ఇష్టమే గాని దుండగులు దేనికి లొంగిపోవటం లేదు ఇరాన్ అధ్యక్షుడు అబుల్ హసన్‌బనిసదర్ నిన్న ఇక్కడ చెప్పారు

'లండన్‌లోని మా సోదరులు ప్రమాదంలో పడినట్లయితే మేము సిద్ధంగా వున్నాము. అంతే కాక 'ద్వార్ మెయిన్' ఎత్తుగడలను లొంగి పోవడం జరగబోదు. చిత్రపు అదూరీ మాకు తెలుసు. దాన్ని అంతం చేస్తాం' అని కూడా ఆయన అన్నారు.

లండన్‌లో ఇరాన్ రాయబార కార్యాలయాన్ని వశపరచుకున్న సాయుధ వ్యక్తులు పాన్ అరబ్ బాత్ ఉద్యమ సభ్యులని పేర్కొనబడింది.

ఇరాన్‌లని 91 మంది రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని, లేని పక్షంలో లండన్‌లో బందీలుగా ఉంచిన వారిని హతమార్చి భవనాన్ని కూడా పేల్చి వేస్తామని సాయుధ దుండగులు హెచ్చరించారు

లండన్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయాన్ని దుండగులు వశపరచుకున్న వైనం హఠాత్తుగా తగిలిన చర్యలు తీసుకునే బాధ్యత బ్రిటిష్ ప్రభుత్వానిదేనని ఇరాన్ విదేశాంగ మంత్రి సాదిక్ కుతుబ్‌జాదే అన్నారు.

తాము మృతవీరులుగా మరణించడానికి సిద్ధంగా వుంటామని లండన్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంలో బందీలుగా ఉన్న 19 మంది ఇరానియన్లు ఇరాన్ ప్రభుత్వానికి పర్యవసానం పంపారని విదేశాంగ మంత్రి తెలియజేశారు. తమ లండన్ దౌత్య కార్యాలయంపై దాడికి ఇరాన్ ప్రయత్నం [illegible] దుండగుల కారణమని [illegible]

లండన్‌లోని బ్రిటిష్ రాయబారకార్యాలయంపై దాడికి సన్నాహాలు జరుగుతున్నట్టు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎదురు చూస్తున్నారు అమెరికా, ఇరాక్‌లు కుట్రకు పన్నిన ఫలితంగానే లండన్ సంఘటన జరిగిందని అయన ఆరోపించారు. లండన్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంపై దాడి పోలియట్ వార్తాసంస్థ 'టాస్' ఖండించింది

ఇరానియన్ బందీలను హతమార్చుతామని సాయుధ వ్యక్తులు నిన్న మధ్యాహ్నం నరకు పెట్టిన గడువు ముగిసింది. కాని ఎటువంటి సంఘటనా జరుగలేదు.

ఇరాన్ దక్షిణ భాగంలోని ఖుజిస్తాన్ [illegible] ఇరాన్ ప్రయోజనాలు ఉండడం కారణమని [illegible]

లండన్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంపై దాడి జరిగితే ప్రతీకారచర్య తప్పదని ఇరాన్ అధ్యక్షుడు అబుల్ హసన్‌బనిసదర్ నిన్న ఇక్కడ చెప్పారు

'లండన్‌లోని మా సోదరులు ప్రమాదంలో పడినట్లయితే మేము సిద్ధంగా వున్నాము. అంతే కాక 'ద్వార్ మెయిన్' ఎత్తుగడలకు లొంగి పోవడం జరగబోదు. చిత్రపు అదూరీ మాకు తెలుసు. దాన్ని అంతం చేస్తాం' అని కూడా ఆయన అన్నారు.

లండన్‌లో ఇరాన్ రాయబార కార్యాలయాన్ని వశపరచుకున్న సాయుధ వ్యక్తులు పాన్ అరబ్ బాత్ ఉద్యమ సభ్యులని పేర్కొనబడింది.

ఇరాన్‌ల ని 91 మంది రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని, లేని పక్షంలో లండన్‌లో బందీలుగా ఉంచిన వారిని హతమార్చి భవనాన్ని కూడా పేల్చి వేస్తామని సాయుధ దుండగులు హెచ్చరించారు

లండన్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయాన్ని దుండగులు వశపరచుకున్న వైనం హఠాత్తుగా తగిలిన చర్యలు తీసుకునే బాధ్యత బ్రిటిష్ ప్రభుత్వానిదేనని ఇరాన్ విదేశాంగ మంత్రి సాదిక్ కుతుబ్‌జాదే అన్నారు.

తాము మృతవీరులుగా మరణించడానికి సిద్ధంగా వుంటామని లండన్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంలో బందీలుగా ఉన్న 19 మంది ఇరానియన్లు ఇరాన్ ప్రభుత్వానికి పర్యవసానం పంపారని విదేశాంగ మంత్రి తెలియజేశారు. తమ లండన్ దౌత్య కార్యాలయంపై దాడికి ఇరాన్ ప్రయత్నం [illegible] దుండగుల కారణమని [illegible]

లండన్‌లోని బ్రిటిష్ రాయబారకార్యాలయంపై దాడికి సన్నాహాలు జరుగుతున్నట్టు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎదురు చూస్తున్నారు అమెరికా, ఇరాక్‌లు కుట్రకు పన్నిన ఫలితంగానే లండన్ సంఘటన జరిగిందని అయన ఆరోపించారు. లండన్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంపై దాడిని సోవియట్ వార్తాసంస్థ 'టాస్' ఖండించింది

ఇరానియన్ బందీలను హతమార్చుతామని సాయుధ వ్యక్తులు నిన్న మధ్యాహ్నం వ

గంటల పంచాంగం

శ్రీ రౌద్రనామ సం. వైశాఖ బ. తదియ: 1980 వ సం. మే 3 శనివారం రా: ఉ. తదియ . సా. 4.23, జ్యేష్ఠ: రా 11.03, శేష వర్జ్యం: 7 04 వరకు.

1980వ సం మే 4 ఆదివారం ఆతి. బ. సమీ సా. 4.42, ఏమాల: రా. 1.34 వర్జ్యం ఉ 9 01 మొదలు 10.40 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
1938 - 1972

ఆంధ్రపత్రిక

ఒరులేరువని యొరవరించిన
వరయన యాప్రియమునన మనంబువళగొ దా
వొరులకు నవి పేయకునికి
వరాయణము పరమధర్మపథములకెల్లన్
(సుభాషితరత్నమాల)

శ్రీ భాద్రపద నామ సం. వైశాఖ బ. తదియ శనివారం

శ్రీ బహుగుణ రాజీనామా

శ్రీ హేమవతీనందన్ బహుగుణ ఒకప్పుడు శ్రీమతి గాంధీ అనుచరులుగా ఉండేవారు. ఆమె పార్టీ వదలి శ్రీ జగజీవనరామ్ వర్గంలోకి మారారు కొంతకాలం పాటు వీరు ఇద్దరూ జనతాలో ఉన్నారు. ఆ తరువాత ఆయన శ్రీదేవరాజ్ సింగ్‌తో పాటు జనతాను వదలి అవద్దర్న ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. కొంత కాలం అనంతరం శ్రీ బహుగుణ మరొకసారి పార్టీ మార్చుకొని శ్రీమతి గాంధీ అనుచరులయిపోయారు శ్రీమతి గాంధీ ఆయనకి పెద్ద పేరుకల పదవిని ఇచ్చారు. కాంగ్రెసు (ఇందిర)కి శ్రీ బహుగుణ సర్వతోక కార్యదర్శిగా ఉన్నారు. అయితే ఈ పదవికి ప్రాముఖ్యం ఎక్కువలేదని తెలుసుకొనటానికి శ్రీ బహుగుణ కొంతకాలంపట్టినట్లు భావించాలి లోకసభ ఎన్నికల సందర్భంలో గాని, రానున్న ఎన్నికల విషయంలో గాని ఆయనని ఎవరు సీట్లు పంపకాన్ని గురించి సంప్రదించినట్లు తోచదు ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో ఆయన పర్దానికి సీట్లు ఇంచుమించు రానట్లే అని చెప్పబడుతోంది చివరికి తమ పరిస్థితి ఎటువంటిదో గ్రహించి శ్రీ బహుగుణ తమ పదవికి రాజీనామా ఇచ్చారు కార్యవర్గసంఘం కేంద్ర పార్లమెంటరీబోర్డులనుంచి కూడా ఆయన తప్పుకున్నారు కాని, పార్టీని ప్రస్తుతానికి ఏదులు కొనరట దీనంతటి గురించి ప్రత్యేకంగా వ్యాఖ్యానించనక్కరలేదు శ్రీ బహుగుణ వంటి అవకాశవాదులకి భారతదేశపు రాజకీయాలలో ఏ మాత్రం కొదువలేదు. సోషలిజం, లౌకిక వాదం, ప్రజాస్వామ్యం మొదలయిన వాటిని ఉదహరించి స్వప్రయోజనాలని సాధించుకునేవిందరిలో నోయన ఒకరు. ఉత్తరప్రదేశ్‌లోని మహమ్మదీయ వర్గాలలో ఆయనకి ఎలుకుబడి ఉన్నట్లు రాజకీయ వ్యాఖ్యాతలు చెబుతున్నారు. రాష్ట్రానికి దగ్గిరగా ఉండేవారికి కూడా ఆయనంటే అభిమానం ఉందట. ఇన్ని అర్హతలు కల శ్రీ బహుగుణ కాంగ్రెసు (ఇందిర)లో చేరిన పిదప తమ వ్యక్తిత్వాన్ని ఇంచుమించు కోల్పోయారు. శ్రీమతి గాంధీ ఇంతకుముందు ఒకసారి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు శ్రీ బహుగుణ ముఖ్యమంత్రిగా అప్పటి కాంగ్రెసు అభ్యర్థులని కొందరిని ఓడించినట్లు ఆరోపణలు వినపడేవి. అధికారంలో ఉంటూనే తమ తోటి వారికి వ్యతిరేకంగా పనిచేసిన వారికి సాధారణ సభ్యులుగా ఉంటూ ఆ పని చెయ్యటం కష్టం ఏమీ కాదు. శ్రీ బహుగుణ నిజంగానే మహమ్మదీయవర్గాలలో రప్పాకి చేరువగా ఉండేవారిలో అంత పలుకుబడి ఉంటే ప్రధాన మంత్రి శ్రీమతి గాంధీకి కొంత ఇబ్బంది కలిగించే పరిస్థితులని తీసుకురాగలరు. ప్రధానమంత్రి ఈ సంగతిని దృష్టిలో ఉంచుకునే శ్రీ బహుగుణకి చెప్పకోతగిన పదవులు ఇతర ప్రయోజనాలు కల్పించలేదని భావించాలి. వామపక్ష నినాదాలుగా చెలామణి అయేవి అధికమయినకొద్దీ భారత దేశపు రాజకీయాలలో అయోమయం అధికం అవుతున్నట్లు తోస్తుంది. కాంగ్రెసు (ఇందిర) పార్టీలో పేచీలు తలఎత్తుతున్నట్లు కొందరు చెప్పుకున్నారు ఈ రాజకీయ పట్టంలో ప్రజాస్వామ్య పద్ధతులకి అవకాశం తక్కువ ఇందులో ఒక వ్యక్తికి తప్ప ఇతరులకి ప్రాముఖ్య లేదు శ్రీ బహుగుణ వంటివారికి ఇది కొత్త ఏమి కాదు తప్పనిసరి తరంలేక కాంగ్రెసు (ఇందిర)నుంచి నిష్క్రమించాలి. ఇంతకి ముందు ఎందరో శ్రీమతి గాంధీ పక్షాన్ని వదలివెళ్లిపోయారు. అవకాశవాదులుగా విడిపోనివారు అంతగా సాధించింది ఏమీ కనిపించదు

చమురు కొరత

ప్రస్తుతం మనదేశం ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కోవలసివస్తున్నది. ఇందులో చమురు మరియు విద్యుత్ కొరతలకు ముఖ్యంగా పేర్కొనవచ్చును. విద్యుత్ కొరత క్రమంగా తొలగిపోయే అవకాశాలు మెండుగా ఉన్నవి, చమురు కొరత మాత్రం శీఘ్రమవుతే తొలగిపోయే అవకాశములు అంతగా కనబడటంలేదు దానికి కారణ రానురాను ఈ సమస్య తీవ్ర రూపం దాల్చనున్నది. నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ ఉన్న చమురు కొరత ముఖ్య కారణం చమురు వాడకం రోజు రోజు పెరిగిపోవడం, మరియు చమురు ఎగుమతి చేసే దేశాల సమస్యా వోపెక్ ప్రతి సంవత్సరం తమ చమురు ఉత్పాదన సామర్థ్యాన్ని తగ్గించుకొనుటయే తత్ఫలితంగా ఈ సంవత్సరాంతం వరకు 60 మిలియన్ల టన్నుల చమురుకొరత ఏర్పడవచ్చును. ఒక వైపు చమురు ఉత్పాదన తగ్గుతూ ఉంటే మరోక వైపు చమురు ధరలు ఆకాశాన్ని అంటుకున్నాయి. చమురు ధరలు పెరగడం వల్ల ఆ మధ్య జపాను యెన్ మరియు జర్మన్ మార్క్ మారక విలువలు పడిపోవడం కూడా జరిగింది.

ఎరువులు, పెట్రో కెమికల్సు తయారీలోను మరియు వాహనాల్లో చమురు వాడకం నిత్యం పెరుగుతూ వస్తున్నది. మొత్తం మీద మనదేశంలో ప్రతి సంవత్సరం చమురు వాడకం ఎనిమిది శాతం చొప్పున పెరుగుతోంది. ఈ మధ్య బొగ్గు కొరత మూలంగా పరిశ్రమల్లో ముఖ్యంగా థర్మల్ కేంద్రాల్లోనూ మరియు సిమెంట్ కర్మాగారాల్లో ఫర్నేస్ ఆయిలు వాడకం పెరిగిపోతున్నది. దేశంలో వర్షాలు లేకపోవడం వల్ల రైతులు పంపుసెట్లపై ఆధారపడటం వల్ల డీసెల్ ఆయిలు వాడకం విపరీతంగా పెరిగింది. విద్యుత్ కొరత మరియు పెట్రోల్ గ్యాస్ కొరత వల్ల గృహోల్లో కిరోసిన్ వాడకం కూడా పెరిగింది. గత డిశంబరు 1979 నాటికి దేశంలో 2.6 మిలియన్ల టన్నుల కిరోసిన్ పరిశ్రమలు మరియు 1.1 మిలియన్ టన్నుల కిరోసిన్ గృహ అవసరాలకు ఉపయోగపడింది.

ఎరువుల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ మరియు కర్నాటక రాష్ట్రాల్లో ఆందోళన రావడం వల్ల మనకి చమురు ఉత్పత్తి ఒడుగుదేరుతుంది. బరౌని, డిగ్బాయ్, గౌహతి, దారుగైనాల్, కోయాలి చమురుశుద్ధి కర్మాగారాలు మూతపడ్డాయి. అందువల్ల కిరోసిన్, డీసెల్ ఆయిలులాంటి తదితర చమురు ఉత్పత్తుల ఉత్పాదన జరగలేదు. దీనికితోడు చమురు దిగుమతి చేస్తానన్న దేశాల నుండి అనుకున్నంత పరిమాణంలో చమురు దిగుమతులు జరగకపోవడంలో పరిస్థితి మరీ క్లిష్టమైంది.

అస్సాం ఆందోళనవల్ల ప్రతి నెల వందకోట్ల విలువగల చమురు ఉత్పాదన జరగలేదు. తత్ఫలితంగా పరిశ్రమలకు రెండు వందల కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా వేయబడినాయి అంతకు ముందే 1979 లో బరౌని చమురు శుద్ధి కర్మాగారంలో సిబ్బంది చేసిన రెండు నెలల సమ్మె కారణాన ఆరు వేల టన్నుల చమురు ఉత్పత్తుల ఉత్పాదన జరగలేదు. ఇరాన్‌లో ఏర్పడిన సంక్షోభంవల్ల ఇరాన్ నుండి చమురు సరఫరాలు ఆగిపోవడంతో మద్రాసు చమురుశుద్ధి కర్మాగారంలో సల్ఫర్ ఉత్పత్తి కుంటువడే ప్రమాదం ఏర్పడింది.

చమురు ఎగుమతి దేశాలు 1973 నుండి చమురు ఉత్పాదనను అంచనాలుగా తగ్గిస్తూ, చమురు ధర పెంచుతూ వస్తున్నాయి. 1973 ప్రాంతంలో బ్యారెలు చమురు ధర డాలర్ చిల్లరగా నుండగా ప్రస్తుతం దాని ధర 33 డాలర్ల వరకు పెరిగింది. బహుశా ఈ సంవత్సరాంతానికి 40 డాలర్ల వరకు పెరిగే అవకాశాలు పొడమొవుతున్నాయి. స్వేచ్ఛా మార్కెట్‌లో కూడా చమురు ధర విపరీతంగా పెరిగిపోయింది. ఈ విధంగా ఒక వైపు చమురు ధరలు పెరగడం మరో వైపు చమురు సరఫరా తగ్గడం వల్ల దేశంలో ఇంధన సమస్య ప్రధానమైనది. ఇరాన్ సంక్షోభం ప్రారంభమైనప్పుడు ఇరాన్ ప్రభుత్వం 1980లో ఐదు మిలియన్ టన్నుల చమురు పంపుతానన్నది. కాని వారు మాట నిలుపుకొంటారనే నమ్మకం లేదు. 2.5 మిలియన్ టన్నుల సరఫరా చేస్తానన్న సౌదీ అరేబియా 1.4 టన్నుల మాత్రమే సరఫరా చేస్తానంటున్నది. ఇరాక్ మాత్రం వాగ్దానం ప్రకారం 3.5 మిలియన్లకు అదనంగా మరో 2.5 మిలియన్ టన్నులు సరఫరాచేసేందుకు సుముఖంగా ఉన్నది. రష్యా 1.5 మిలియన్ టన్నులు పంపనున్నది. దీనికి బదులుగా బియ్యం రష్యాకి ఎగుమతి చేయాల్సి ఉంటుంది. అల్జీరియా ఒక మిలియన్ టన్ను, మెక్సికో [1] మిలియన్ టన్ను మరియు నైజీరియా 50 లక్షల టన్నులు సరఫరా చేసేందుకు సూత్రప్రాయంగా ఒప్పుకున్నాయి.

పరిశ్రమల్లో డీసెల్, ఫర్నేస్ ఆయిల్, గృహాల్లో కిరోసిన్‌లాంటి ఇతర చమురు ఉత్పత్తులకు పత్యామ్నాయంగా పెట్రోల్ గ్యాస్‌లాంటి చమురు వాయువులను బహుముఖంగా ఉపయోగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బొంబాయి సమీపంలో గల ఉరాన్‌లో పెట్రోలియం గ్యాస్ ఉత్పాదక కేంద్రాన్ని విస్తరిస్తున్నారు.

చమురు మరియు సహజ వాయు సంస్థ నరసాపూర్ వద్ద అపార చమురు నిల్వలున్నట్లు కనుగొన్నారు. బాంబే హై ప్రాంతంలో చమురు ఉత్పాదక శక్తిని పెంచుతున్నారు. ప్రస్తుతం గుజరాత్‌లో కోయాలి చమురుశుద్ధి కర్మాగారాన్ని విస్తరిస్తున్నారు. దేశంలో అతి పెద్దదయిన మథుర చమురుశుద్ధి కర్మాగారపు నిర్మాణం దాదాపు పూర్తయినట్లే. దేశంలో ఉన్న జల మరియు భూగర్భంలో చమురు అన్వేషణ కార్యక్రమాలు చురుగ్గా జరుగుచున్నాయి. అనుకున్నట్లు మన అన్వేషణలు ఫలిస్తే అతి త్వరలో మనం చమురు ఉత్పాదనలో స్వయంప్రతిపత్తి సాధించగలుగుతాం.

—చిలువేరు వసంతసాగర్.

దురాలోచన - దూరాలోచన

మనం సాధారణంగా బాగా జాగ్రత్త కలవాళ్లని దూరాలోచనపరులం అంటాము. చెడ్డ వాళ్లని అమ్మో! ఎంత దురాలోచనపరుడో అంటాము. వరుసైన వాళ్లని మీరు దురాలోచన చేశారా దూరాలోచనా అని చమత్కరిస్తాము. ఉదాహరణకి భారత యుద్ధం నిర్ణయమయ్యాక అర్జునుడు దుర్యోధనుడు అనుకోకుండా ఒకేసారి కృష్ణున్ని సాయం అర్థించడానికి వెళ్తారు. కృష్ణుడు స్వయంగా తాను ఒకర్నికి, తన సేన ఒకర్నికి సాయంవస్తాము. ఎవరికేది కావాలో అడగమంటాడు. అర్జునుడు దూరాలోచనతో కృష్ణుడిని కోరుకుంటాడు. దుర్యోధనుడు దురాలోచనతో సేనని కోరుకుంటాడు. దురాలోచనకి, దూరాలోచనకి తేడా అది.

మనం నిలువుకోవాల్సింది దూరాలోచన వదల్చుకోవలసింది దురాలోచన. మనం చేయబోయే పనిని దూరాలోచనతో లాభనష్టాలను మంచి చెడులను బేరీజు వేసుకుంటు చేస్తే మనం అపాయంలో ఇరుక్కోము ఇంకొకళ్ళకి కీడుగించేపనులు చేసేటప్పుడు దూరాలోచనతో వేస్తే మన చర్య వల్ల సమాజము మనము నష్టపోకుండా ఉంటాము. అల్లాగే విద్యార్థులు తమ హక్కులు పరిరక్షించుకోవటం కోసం చేసే కార్యక్రమాలు దూరాలోచనలో చేస్తే దురాలోచనకి బలికాకుండా ఉంటారు దురాలోచన నెదుర్కోవాలంటే దూరాలోచన కావాలి. కాబట్టి దూరాలోచనకి దగ్గరగా దురాలోచనకి దూరంగా ఉండటానికి ప్రయత్నించాలి.

ఈ రోజుల్లో పార్టీ ఫిరాయింపు దారులందరు దురాలోచనపరులే న దూరాలోచనా పరులే. స్వార్థం, మితిమీరి దేశాన్ని, తమ స్వార్థానికి బలి చేస్తున్నారు. ఇట్లా చేయటం ఎదిగే మొక్కను కోసివేయడమే అవుతుంది.

నాడు బలాబల నిరూపణలో శ్రీమతి ఇందిరాగాంధి చరణ్‌ను బలపర్చింది. ఇది దురాలోచనాపూరిత దూరాలోచన. దురాలోచన వల్ల చరణ్‌సింగ్‌ని దించి జనతాను చీల్చింది. దూరాలోచన వలన తనన తాను కాపాడుకోవచ్చుకుంది. ఏమైన దురాలోచన లేని దూరాలోచనను అలవర్చుకుంటే జీవితం సుఖవంతం చేసికోగలుగుతాము. శాశ్వతమైన విలువలు సంతరించుకోవానికి ప్రయత్నించగలుగుతాము.

—ఆర్. జినకదుర్గ

మనసినిమాలు



భార్యాభర్తల యుగళ గీతాలు

నిజ జీవితంలో భార్యా భర్తలు, ప్రేయసి ప్రియులుగాని యుగళ గీతాలు పాడుకోరు. కాని మన సినిమాలలో తప్పకుండా పాడుకుంటారు.

ఎం ఆర్. బి., కర్నూలు.

మా ఊరి సమస్య

ఈ కిందివి మా ఊరి సమస్యలు సంవత్సరాలయినప్పటికి ఒక నెల రోజులపాటు ఆంధ్రపత్రికలో పంపుతాము. పాఠకుల్ని బట్టి విజయవాడ— సికింద్రాబాదు ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్యపోస్టు కార్డులపై మాత్రమే వ్రాసి పంపవలెను.

పెద చెరువుమెడ

జనాభా 1200, మరుగుదొడ్డి సౌకర్యం లేదు.

జి. శ్రీశైలం, పెద్దచెరువుమెడ, వయా నడాకిపేట, సింగరెడ్డి తాలూకా, [మెదక్].

రామస్వామిపల్లె

మా ఊరికి గ్రంథాలయం లేదు.

ఎ. శ్రీరామమూర్తి, రామస్వామిపల్లి, అత్మకూరుతాలూకా [నెల్లూరు].

తిప్పారెడిపల్లె

మాకు నీటి కరువు ఉంది.

ఎన్ రామచంద్రారెడ్డి, ఎన్ బాలిరెడ్డి, తిప్పారెడ్డిపల్లె, యాడికి పోస్టు, తాడిపత్రి తాలూకా, [అనంతపురం]515408.

వనితావాణి

[వనితావాణి శీర్షికకు లేఖలు పంపిన ఈ క్రింది వారికి ఒక నెల రోజులపాటు పత్రిక పంపబడును.]

స్త్రీలు-వారి వాగరికత

అలంకరణ స్త్రీకి చాలా ప్రీతి. అలా అని మితిమీరిన అలంకరణవలన ఉన్న అందము కూడా చెడిపోవును. బంగారము చాలా విలువైనది. అయితే అది ప్రమోగదు. కంచు విలువ తక్కువైన అది ప్రమోగుతుంది. కంచు ప్రమోగనట్లు కనకంబు ప్రమోగునా ! అని వేమన అన్నాడు. ఎంత ప్రమోగు నప్పటికిని కంచుకు కనకము విలువరాదు. కనుక ఆడంబరము ముఖ్యముకాదు. గుణము ముఖ్యము. సినిమాల పుణ్యమాని సరికొత్త ఫ్యాషన్లకు స్త్రీలే ఎక్కువ మోజుపడుతున్నారు. ఈవాడు స్త్రీలలో సిగ్గు మచ్చుకైనా కానరాదు. స్త్రీకి సిగ్గు అందము. అలా అని అనవసరముగా సిగ్గుపడిపోవడముచూపరులకు అసహ్యముగా యుంటుంది.

ఇక దుస్తుల విషయానికి వస్తే మగాడి పాంటు, షర్టు వేసుకొని తన అవయవ సౌష్టవాన్ని ప్రదర్శిస్తు దర్శనమిస్తుంటారు. అది ఎంత అసభ్యతగా యుంటుందో యువకుల మీద దాని ప్రభావము ఎలా ఉంటుందో వారికే తెలియదు. ఈవాడు 30, 40 సంవత్సరములు ఉన్న ఆడవారు కూడా ప్యాషన్లు దుస్తులు ధరించి కన్నెపిల్లలుగా దలామణీ అవుతున్నారు.

ఈవాడు ఏ పత్రిక ముఖ చిత్రము చూచినా, స్త్రీల అర్ధనగ్న, నగ్న చిత్రాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. చిత్రాలు అలా తీయించుకుంటున్నారు స్త్రీలే ! అయితే స్త్రీలే డబ్బు కోసము ఇలాంటి అవకాశాలు కల్పిస్తున్నారు. ఎవరైనా అర్ధనగ్న, నగ్న చిత్రాలు తీస్తున్నారంటే దానికి స్త్రీలు సహకారముంటేకదా! అలాంటి చిత్రాలు తిప్పొన్నారు. ఒక స్త్రీ తను ఇచ్చిన మోడల్ అవిడకే పరిమితముకాదు. దాని వలన వయస్సులో యున్న కన్నె పిల్లలకు, యువకులకు కూడా వెర్రెక్కించి అనేక అనర్థాలకు దారి తీస్తుందనటలో సందేహములేదు.

కుమారి యం. లక్ష్మీజెల్లి

రాజకీయాలలో ప్రాతినిధ్యం

మహారాష్ట్రం అక్షర క్రమంలో వస్తుంటున్న, మహిళా శ్రేయస్సు, ఉద్యోగ విషయాలలో చాలా వెనుకబడే ఉండంటే అతిశయోక్తి కాదేమో ! ముఖ్యంగా రాజకీయ రంగంలో మహిళలకు ప్రాతినిధ్యమేలేదు. 1978 లో జరిగిన 6 వ శాసనసభ ఎన్నికలలో అప్పటి స్థానాలు 294 లకు 10 స్థానాలకు మాత్రమే వీరు ప్రాతినిధ్యం వహించారు. అప్పటి 21 జిల్లాలలో 11 జిల్లాలలో స్త్రీ వోటర్లే ఎక్కువ. రాష్ట్రంలో పురుష వోటర్లకంటె, 2 లక్షల 25వేల మంది స్త్రీ వోటర్లే ఎక్కువ. 13 జిల్లాలలో 1 సీటు కూడా వీరికి ధక్కలేదు.

మహిళాలోకం ముందుకు పోవాలంటే, ఆసన సభలలో జనాభా ప్రాతిపదికగా వీరికి ప్రాతినిధ్యం కల్పించాలి. పేడ్యూలు జాతుల, తెగలకువలె, వీరికి కూడా రిజర్వుడు నియోజకవర్గాలు కేటాయించాలి.

శాసన సభల మహిళల అవసరాలను వీరే చర్చించి శాసనాలుచేయించగలరు. విద్యా, వైజ్ఞానిక రంగాలలో ఎంతో ముందుకు పోతున్న మహిళాలోకం, రాజకీయ రంగంలో ముందుండి తమ ప్రాతినిధ్యాన్ని పెంపొందించుకోవడానికి కృషిచేయాలి. అన్ని రాజకీయ పార్టీలు అవగాహనకు వచ్చి, జనవరిలో జరిగే లోక్‌సభ ఎన్నికలలో కనీసం 10 స్థానాలైనా మహిళలకే కేటాయించేలా చూడగలందులకు విజ్ఞప్తి చేస్తున్నాను. సాంఘిక దురాచారాలను ఐక్యపోరాటంతో ఎదుర్కోవటం కష్టం కాదు. స్త్రీలు గ్రామ స్థాయినుంచి పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేయాలి. మూడ నమ్మకాలను, బూజు పట్టిన సనాతన దృక్పథాలను విడనాడాలి. అప్పుడే మహిళాలోకం ఎన్ని సవాళ్లనైనా ఎదుర్కొనగలదు.

ఎ. నాగమణి, అల్లవరం.

శ్రీ అభ్యుదయం

స్త్రీలు రాజ్యమేలిన మన గత సంస్కృతిని నేటి సంస్కృతిని పోల్చిచూస్తే మనం ముందుకు వెడుతున్నది, వెనుకకు వెడుతున్నది తెలుస్తుంది. "ఓమెన్ ఫ్రీడం" అనే పదానికి మూలం నీవాదాలతో గొంతు చించుకొని ఘోషిస్తున్న ఈ నవీన యుగంలో స్త్రీకి స్వేచ్ఛనివ్వటం చేతకాకపోయినా సాటిమనిషిగా అయినా ఆదరించలేని ఎంస్కారహీనులు ఇంకా ఈ పవిత్ర భారతావనిలో ఉన్నంతకాలము స్త్రీలు ధైర్యంగా తల ఎత్తుకు తిరగలేరు. ఇటువంటి పురుషులలో మార్పువస్తే కాని స్త్రీ అభ్యుదయం సాధ్యంకాదు. సమాన హక్కులిచ్చామంటూ ఉద్యోగాలిచ్చే వూళ్లో ఏలమన్నంత మాత్రాన ప్రగతి సాధ్యంకాదు. మహిళా సంవత్సరాలు దశాబ్దాలు అంటూ వేదికలెక్కి ఉపన్యాసాలిచ్చి, రైళ్లు, బస్సులలో సీటు సంపాదించేరికి స్త్రీలు తాము ఏదో ప్రగతి సాధించామనుకొని భ్రమ పడుతున్నారు దాని ఇది లవలేశైన ప్రగతికాదు అదీగాక ప్రస్తుత పరిణామాలలో కూడా స్త్రీకి సరియైన స్థానం లభించటంలేదు. ఈ విధంగా రాజకీయాలలోను, సామాజిక జీవనంలోను కూడా స్త్రీలు ముందడుగు వెయలేకపోతున్నారంటే దానికి సగం కారణం పురుషులేనని చెప్పక తప్పదు అంటేగాదు. కొన్ని సమయాలలో స్త్రీతైనా సాటి స్త్రీతో ఆటలు, సానుభూతి ఉండదు. వీరు తమ మనుషుల్లోని అమాయాయ, ద్వేషాలు పరిధినిమించి బయటకు చూడలేరు. ముందుతరం వంటి వారిలో మార్పు లేనంతకాలగతి.

అంతేగాదు స్త్రీకి ఏ సమయంలోను తన శరీరం తనకి శత్రువు దాని నాడు స్త్రీ అభ్యుదయానికి ఎవరూహించని గట్టుకు కృషి సలపనవసరంలేదు. మహాత్మాగాంధీగారు చెప్పినట్లు అర్ధరాత్రి అందమైన ఆడపిల్ల ఒంటెడు నగలతో నడిరోడ్డుమీద నడిచి ఒంటరిగా ఇంటికి సురక్షితంగా రాగలిగితే స్త్రీలు ప్రగతి సాధించినట్లే కాని ప్రస్తుత పరిస్థితులలో పట్టపగలే బయటికి రావడానికి స్త్రీలు బెదరిపోతున్నారు. ఇటువంటి సమాజ వ్యవస్థలో స్త్రీ అభ్యుదయం సాధించాలంటే ఏం చేయాలి ? ప్రకృతి సిద్ధమైన శరీరాకృతిని మార్చలేము కాబట్టి ఆ మార్చేదో మనుషుల్లోను, మనసుల లోను రావాలి. అదే స్త్రీ అభ్యుదయానికి నాంది పలుకుతుంది.

ఎన్ని ఆదర్శాలు, నల్లించిన ఆచరణ లేనివాడు ఏ విధమైన ప్రగతిని సాధించలేము అనే విషయాన్ని గ్రహించి యువతరం ముందుకు సాగాలి.

వి. పద్మావతి రేవల్లె.

ఎవరిదీ నేరం ?

ఎక్కడుంది లోపం

మాతృత్వమనేది స్త్రీకి చాల అపురూపమైనదని అందరూ అంటూనంటారు. శిశువు పుట్టే వరకూ ఆ తల్లికి ఆడబిడ్డా ? మగబిడ్డా ? అనే సంగతి తెలియదు. కానీ మగబిడ్డే పుడతాడని, పుట్టాలని ప్రతివారూ ఆశపడతారు. ఏ బిడ్డ అయినా ఒకటేకదా ? కాని 'ఆడపిల్ల' పుట్టిందనగానే 'అయ్యో' అంటూ తెగబాధపడి పోతారు. 'మగబిడ్డ' పుడితే తల్లిదండ్రులను ఉద్ధరించడానికే పుట్టాడన్నటుగా అపరిమితంగా సంతోషిస్తారు. మగ పిల్లలను ప్రత్యేకమైన ఆదరాభిమానాలు, ఎక్కువగా సౌకర్యాలు కలిగిస్తూ ఆడపిల్లలను తక్కువ చూపు చూడడం వలన చిన్నప్పటి నుండే మగ పిల్లలలో ఆడ పిల్లలపైన తక్కువ భావం పెరుగుతూ వస్తుంది. ఇలా చూడ్డానికి ఆడపిల్లలలోని అనర్హత ఏమిటి ? మగ పిల్లాడైనంత మాత్రాన అతడు ఆడపిల్లలి కంటే ఎక్కువగా ఏమి చేయగలడు ? సమానంగానే పుట్టిన ఆడ, మగ బిడ్డల విషయంలో తల్లిదండ్రులు తప్పు లేదా లెందుకు చూపుతున్నారు ? తల్లిదండ్రులే ఇలా అసమానత్వాన్ని చూపిస్తే ఇక బయటివారు మాత్రం ఆడపిల్లలను ఎక్కువగా ఎలా చూస్తారు ? మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలను కూడా చూసుకోక పోయినంత మాత్రాన మగపిల్లల పిది అసూయ, ఈర్ష్య పెరుగుతుంది. కాని మగపిల్లాడుగా పుట్టడమే ఒక ఘనకార్య మన్నట్లుగా వారిని అపురూపంగా చూస్తే, మరి ఆ మగపిల్లలు ప్రత్యేకంగా ఉద్ధరిస్తారో, ఈ ఆడపిల్లలు ఏ పాతాళానికి తొక్కేస్తారో అర్థం కాక బాధపడతారు. ఎంత మంది ఆడపిల్లలు తలిదండ్రుల బరువు బాధ్యతల్లో పాలు పంచుకోవడం లేదూ ? మగ పిల్లలు పైసా సంపాదన లేకపోగా వూరంతా బలాదూరు తిరిగినా పాపి పరువు ఆడపిల్లలు బాధ్యత తెలిసికొని, బరువు బాధ్యతల్లో ధృవనైనంత వరకు పాలుపంచుకొంటే పోతుందా ఆ పరువు ? ఇంటికి పెద్ద కుమార్తెగా ఉండి, తన దారి తను చూచుకొని వెళ్లిపోతే అవుడు పరువు నిలబెట్టేనట్లవుతుందా ? ఆ పరువు ప్రతిష్టలు వెనకాల ఉన్న పిల్లలకు జీవనోపాధిని కలిగిస్తాయా ? వారికి తిండి సంపాదించి పెడతాయా ? ఇంటికి పెద్ద కొడుకుగా వుండి తమ వదవులకు ఉద్యోగాలకు తల్లిదండ్రులు అప్పులుచేసి చదివించిన సంగతి తెలిసీ కూడా తమ దారిన తాము రెక్కలొచ్చిన పక్షుల్లాగా వెళ్లిపోయే మగపిల్లలను మనం చూడడంలేదూ ? ఆడవాళ్లకు సమాన హక్కులంటే కావాలి టోయ్ అని నెత్తికెక్కిస్తారే తప్ప వారి బాధ నర్థం చేసుకోరేం ? తమ స్థానం గుర్తించమని ఆక్రోశించాలన్న మగవారి కంటే ఆధికంగా భావించమని అడుగలేరే ? చదువులలోన, ఉద్యోగాలలోనే కాక ఏ రంగంలో చూసినా మగవారితో పాటు స్త్రీలు కూడా సమానంగా ముందంజ వేస్తున్నారే ? ఇంకా ఏలోపం వలన ఆడపిల్లలను చిన్నచూపు చూస్తున్నారు. ఆడపిల్లలకు చదువు లెందుకు పెళ్ళాని నిర్లక్ష్యంగా భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడే కొన్ని అవకాశాన్ని పోగొట్టుకున్నారో తెలుసుకోవడం లేదు ఎవరూ. తమ పిల్లలకు లభించవలసిన వారి సేవలా ? ఎవరిది నేరం ? ఎక్కడుంది లోపం ?

డి. ప్రేమావతి, పంగనూరు.

వినోదం

3 5 1980 శనివారం

ఈ రోజు 1902 వైశాఖ 13

* మేషం : మీకు ఆర్థిక లాభం గల దినం. క్రయ క్రయం అంది రాగల దినం. మిత్రులు, బంధువులు యిల్లు చేరగలరు. సోదరవర్గీయులను కలిసికోగలరు. పాతబాకీలు వసూలు కాగలవు.
* వృషభం : మీ మిత్రులు, ఆత్మీయులు, మీ వ్యాపార విషయంలోను, ఉద్యోగ విషయకముగానో, పీకు ఆలోచనలు చెప్పగలరు. గౌరవించండి ద్రవ్యాదాయం సంభవించే దినం.
* మిథునం : నూతన వ్యవహారాలు బాగుంటాయి. క్రయ క్రయం లాభ దాయకం. ప్రయాణ సూచన గలదు. ఉద్యోగలోపం లేదు. వృత్తిలో లాభదాయక దినం
* కర్కాటకం : కళారంగంలో మీకు గౌరవ చిహ్నాలు తుంటాయి. పదిమందిలో గౌరవ ముంటుంది. పత్రికా గౌరవమో, సభా గౌరవమో సంభవం. శుభ కార్యాలోచనలుండగలవు.
* సింహం : ఆరోగ్య లోపం చాలావందికి కనిపించగలదు. వ్యాపారం లాభదాయకం. ఉద్యోగం అనుకూలం. ధైర్యకార్యాచరణ కూడా సంభవం.
* కన్య : క్రీడారంగ విశేషముంటుంది. కృషి చేయండి అంతర్జాతీయ ఖ్యాతికొంద రకు సంభవం. చేయిజారిపోయిన ధనం కాని, వస్తువులుగాని సంభ్రమయ్యే దినం గాదు.
* తులా: ఆలోచనలతోనే పొద్దుపోతుంది. కృషిలోపం చేయరాదు. వ్యాపారస్తులకు అనుకూలదినం. వ్యవసాయదారులు, మాతనంగా మార్పులు చేయబోతారు లాభదాయకమే.
* వృశ్చికం : మీ కార్యక్రమం చక్కగా సాగుతుంది. బంధువుల ఆరోగ్యాన్ని గూర్చి కలవరపడుతారు. చాల మంది ఉత్పాదనకంగా క్రీడారంగంలో అవకాశాలుండబోతాయి. మిత్ర సహాయమున్నది
* ధనుస్సు : ద్రవ్యాదాయం గల దినం వ్యాపారంలో ఎంతో జాగరూకత చూపవలసిన దినం విరోధి కాలక్షేపాల్లో పాలొ నగలరు. దినఫలం అనుకూలమే
* మకరం : నూతన విషయాలు తెలిసికొంటారు అప్రయత్నంగా రాబడి కనిపిస్తుంది. ఉత్తరాలమూలాన ముఖ్యవిషయాలు తెలిసికోగలరు. ఆశించిన విధంగానే వివరాలు తెలుస్తాయి.
* కుంభం : వృత్తిలో వికాసముంటుంది. ఉద్యోగంలో హాయి చిక్కుతుంది. ఆరోగ్యం బాగుంటుంది ద్రవ్యాదాయ మున్నది క్రయ విక్రయాలలో లోపంరాదు.
* మీనం : మిత్ర సహాయం, బంధువుల అనురాగం, మీ ఎనోధైర్యం మీవ్యాపారానికి, అధిక లాభార్జనకు సహాయ పడగలవు. ఆరోగ్యలోపంలేదు. కృషికి దగిన ఫలితమున్నది

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

అరణ్య కాండ

* యామిజాల పద్మనాభస్వామి *

52 వ సర్గ

విక్రోశం తీం దృఢం సీతాం
దృష్ట్వా దుఃఖ తథాగతాం
తాంతు లక్ష్మణ రామేతి
క్రోశంతాం ఏవధూర స్వరమ్ 43
అపేక్షమాణాం బహుశః
వైదేహీం ధరణితలం
సతామాకులకే శాంత్రాం
విద్రవన్తు విశేషకాన్
జటారాత్మ వినాశాయ
దశగ్రీవో మన స్సిసీన్ 44

లక్ష్మణుణి రామున్ణి దీనదీనంగా ఎలుగెత్తి పిలుస

కావలెను

10వతరగతి ఇంటర్, డిగ్రీలు చదివిన టుటకు నెలకు 450నుండి రు. 500 జీతముపై రిటైర్డు టిఇడిలు కావలెను విశ్వభారతి విద్యానికేతన్, గుడివాడ—521301.

వెంట్రప్రగడ గ్రామపంచాయితీ టెండరు ప్రకటన

ఆర్. ఒ. సి. నెం. 19/80 ఎ2

కృష్ణాజిల్లా పామర్రు తాలూకా, వెంట్రప్రగడ గ్రామ పంచాయతీ పరిధిలోని యీ దిగువ ఉదహరించబడిన పనిని పూర్తి చేయుటకు, యీ దిగువ నంతకము చేసిన వారిచే గాని లేక వారిఅధికారము పొందిన వారిచే గాని 12.5.1980వ తేది ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వెంట్రప్రగడ గ్రామ పంచాయతీ కార్యాలయమున నందు సీల్డు టెండర్లు స్వీకరింపబడును. అదే రోజు సాయంత్రం 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, మిగిలిన వివరములు ఆఫీసు పని వేళలందు తెలుసుకొనవచ్చును.

పని వివరము : చెరువు కాల్వ బకారు క్వారీ రబ్బిషు రిపేర్లు.

ఎస్టిమేటు మొత్తం రు. 10,000

భరావతు మొత్తం: రు. 500.

పనిపూర్తి చేయవలసినకాలము: 6నెలలు.

(సం) కె.వి.సుబ్బారావు బి ఎ

వెంట్రప్రగడ, 28.4.80. కార్యనిర్వహణాధికారి, గ్రామపంచాయితీ.

కావలెను

ఎస్.ఎస్.సి విద్యార్థులకు చక్కని అవకాశము

Regd. by Govt. of A P

1980ఏప్రియల్‌లో ఎస్.ఎస్.సి-పరీక్షలు వ్రాసిన విద్యార్థినీ విద్యార్థులకు వేసవిసెలవులు వృథాకాకుండా ఉండుటకు అగ్రికల్చర్ కోర్సులో రెండు నెలలు శిక్షణ యిచ్చి ఈ క్రింది ఉద్యోగములో నియమించబడుదురు. స్త్రీలకు ప్రత్యేక స్కూల్ కలదు. ఉచితంభోజనము, వసతి, గ్రామరు, హాస్టలు, పెద్దపుర్మపోండ్, స్త్రీలకు ఎంబ్రాయిడరీ అల్లికలు, కుట్టుపనులు టైలరింగ్ నేర్పబడును. ఇవిగాక నెలకు100ఉపకారవేతనము ఇవ్వబడును.

ఉద్యోగములు : (1) Field Man (2) Field Asst, (3) Sub Asst (4) Garden Supervisor (5) Sugarcane inspector (6) Technical Assistant

విద్యార్హత : 7th Class passed to S S C, Inter Degree Passed or Failed postal ద్వారా కూడా శిక్షణ ఇవ్వబడును. మొత్తంఖాళీలు: 180, శిక్షణకాలం : 2నెలలు, వయస్సు: 15 నుండి 35 సంవత్సరాలు.జీతం స్కేలు:350రూ.నుండి650 వరకు. పై ఉద్యోగములు చేయుటకై శిక్షణ పొందు విద్యార్థినీ, విద్యార్థులు, అన్ని వివరములకు ఈక్రింది అడ్రసుకు 15-5-80 తేదీలోగా రు.3ఎం.ఒ.ద్వారా పంపి అప్లికేషన్& ప్రాస్పెక్టస్‌ను పొందవచ్చును. Principal Sri Venkateswara Technical Agriculture Training College Chilakaluripet Guntur Dt.

ప్రఖ్యాత ఇంజనీర్ డా. తాతారావుకు సి.బి.ఐ.పి. బహుమతి

న్యూఢిల్లీ, మే 2 : సీనియరుడు ఇయ్యర్ కెంద్ర నుండి [illegible] ఉద్యోగస్థులు [illegible] కెంద్ర మిషన్ [illegible] ప్రఖ్యాత విద్యుత్ ఇంజనీరు డా. తాతారావుకు అందించారు.

పిన్ వాల్ నూనవ్ థర్మల్ విద్యుత్ కేంద్రాలు నెలకొల్పే విషయంలోను, వాగార్జున సాగర్‌లో తొలిగా నెలకొల్పబడిన పంపుల ద్వారా నీటి పద్ధతి విషయంలోను డా. తాతారావుకు విశేష ఖ్యాతి ఉంది. డా. తాతారావు లోగడ సి బి ఐ పి అధ్యక్షుడు.

సి. బి. ఐ. పి. 50 వార్షికోత్సవంలో డా. తాతారావు— అఖిల భారత ఇంజనీరింగ్ సర్వీసును నెలకొల్పాలని సూచించారు. సూపర్ థర్మల్ కెంద్రాలను, ప్రాజెక్టు, జాతీయ గ్రిడ్‌లను నెలకొల్పిన ఘనత ఇంజనీరులకు లభించిన భారత సర్వీసు నిర్మాణం నాటిది అయినప్పటికీ అన్నారు.

కాంగ్రెసు(ఐ) పార్టీ పదవులకు బహుగుణ రాజీనామా

న్యూఢిల్లీ, మే 2 - ఇందిరా కాంగ్రెసు సెక్రెటరీజనరల్ పదవికి, కార్యవర్గం సభ్యత్వానికి, పార్లమెంటు సభ్యత్వానికి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ రాజీనామా చేశారు. పదిరోజుల నుండి చెయులెత్తి పోయినట్లున్నారు.

ఆనవరమైన బరువుగా, అక్కరలేని అతిథిగా తాను ఉండలేనని శ్రీ బహుగుణ విలేకరి సమావేశానికి చెప్పారు.

ఇందిరా కాంగ్రెసులో తాను సాధారణ సభ్యునిగా కొనసాగుతున్నారు.

సెక్రెటరీ జనరల్ పదవికి ఎందుకు రాజీనామా చేసింది తెలియజేయవలసిందిగా కోరవలసిన సమయంలో తాను నాటిని పదవి రిక్తతను శ్రీ బహుగుణ అన్నారు

తన పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ బహుగుణ ముక్తసరిగా లేఖ వ్రాశారు.

కాంగ్రెసు [ఐ]లో చేరినప్పటినుంచి సెక్రెటరీజనరల్‌గాను యితర ప్రధాన బాధ్యతలలోను తాను పని చేయలేకపోతున్నా పని శ్రీ బహుగుణ చెప్పారు.

పదవులను వదిలిన తరువాత తమకు సుఖంగా ఉన్నదన్నారు.

కేంద్ర పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ఒక్కదానికి మాత్రమే తాను హాజరయానని, శాసనసభల ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికలు జరిపే సమావేశాలు ప్రధాని ఇంట జరిగినప్పుడు తాను హాజరు కాలేదని శ్రీ బహుగుణ చెప్పారు.

నన్ను ఎవరూ లెక్క చేస్తారు? వార్తా పత్రికల వారుకూడా నన్ను గుర్తించలేదు అని శ్రీ బహుగుణ అన్నారు.

శ్రీబహుగుణఆధ్వర్యంలో గల సి. ఎస్. డి లో సంతృప్తి కొంతకాలంగా కానవస్తున్నది. ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ [ఐ]సంఘాన్ని తిరిగి నిర్మాణం చేసినప్పుడు ఈ అసంతృప్తి మరింత ప్రస్ఫుటంగా కానవచ్చింది.

ఉత్తరప్రదేశ్‌లోని పరిస్థితులను వివరిస్తూ బహుగుణ గట్టి మద్దతుదారులలో ఒకరు శ్రీమతి ఇందిరాగాంధికి లేఖ వ్రాశారట. పార్టీ వ్యవహారాలను గురించి శ్రీమతి ఇందిరాగాంధికి శ్రీ బహుగుణ లేఖ వ్రాసినట్లు అనుగు లెక్కు లన అయిన మద్దతుదారులు చెప్పారు.

హైదరాబాద్ "ఈనాడు" లాకౌట్

హైదరాబాద్, మే 2 'ఈనాడు' హైదరాబాద్ ప్రెస్‌లో బుధవారంరాత్రి విద్యుదంకాండ జరిగినదరిమిలా ఈనాడు యాజమాన్యం వారు కంపోజింగ్, ప్రూఫ్‌రీడింగ్, ప్రింటింగ్ సెక్షన్లలో లాకౌట్ ప్రకటించారు

దాదాపు 40మంది ఈనాడు కార్మికులు ఎస్.పి.ఆర్. నర్సారెడ్డు, మొదలైన సభ్యులకు చెందిన ఉద్యోగులు 30మందిలో కలసి బుధవారం రాత్రి ఈనాడు ప్రెస్‌లో విద్యుదంకాండ జరగించారని, యాజమాన్యం ఒక ఎత్తిపొడుపులో తెలియజేసింది.

పత్రికా కార్యాలయంపై దాడిచేసిన వ్యక్తులు పెట్రోల్, పెట్రోమెంటర్ లైట్లను విచ్ఛిన్నం చేశారని, ఆ సమయంలో డ్యూటీలో ఉన్న కంపోజిటర్లు; ప్రూఫ్‌రీడర్లు కడా వారితో కలసి ఫర్నిచర్, ట్యూబ్‌లైట్లు, గాజుపరికరాలు ధ్వంసం చేశారని, వారిలో చెరని కార్మికులను కొట్టారని యాజమాన్యం ఆరోపించింది

ఈ విధ్వంసకాండలో ఆరుగురికి గాయాలు తగిలాయని, పోలీసులు రంగంలోకి రాగానే వారిపై రాళ్ళు విసిరారని, అప్పుడు పోలీసులు బలప్రయోగం జరపవలసి వచ్చిందని యాజమాన్యం ఫోర్కొన్నది

అంతకుముందు కంపోజిటర్ ట్రైనీలు పని సంతృప్తికరంగా లేదని ఆరుగురిని యాజమాన్యంపని విధులనుండి తొలగించింది.

తొలగించిన వారిని తిరిగి పనిలోకి చేర్చుకొనకపోతే జరుగబోయే పరిణామాలకు యాజమాన్యమే బాధ్యత వహించవలసి ఉంటుందని ఈనాడు ఉద్యోగుల సంఘ కార్యదర్శి హెచ్చరించారు.

విధ్వంసకాండకు సంబంధించిన కేసులో ఈనాడు ఉద్యోగులు సహా 19 మంది అరెస్టు చేయబడ్డారని నగర్ పోలీసు కమిషనర్ శ్రీ పి. వి. పవిత్రన్ తెలియజేశారు.

ప్రకటన

కృష్ణాజిల్లా, నందిగామ కావూరుస్తులు, చింతా సుబ్బారావుగారి కుమార్తె పూర్ణ చంద్రరావు, ప్రొప్రయిటరు "నిర్మలా ఇండస్ట్రీస్" గుడివాడ యిందు మూలముగ తెలియజేయునది ఏమనగా :

ఫర్ స్టాంపు వేసి, నేను సంతకము పెట్టిన నిర్మలా ఇండస్ట్రీస్, లెటరు హెడ్ పేపర్లు, మూడు సమారు నెల రోజుల క్రిందట ఎక్కడో పోయినవి. అవి ఉపయోగించి ఎవరైనా మోసము చేసేయుదల, అవి నన్నుగాని, "నిర్మలా ఇండస్ట్రీస్"ను గాని, ఏ విధముగానూ బాధించు వనియూ, మరియూ అట్టివారిపై చట్ట చర్య తీసుకోబడునని యు, యీ ప్రకటనద్వారా తెలియజేయడమైనది.

ఇట్లు,

చింతా పూర్ణిచంద్రరావు,

ప్రొప్రయిటర్ : నిర్మలా ఇండస్ట్రీస్

గుడివాడ, కృష్ణాజిల్లా.30.4.80.

APPLICATIONS INVITED

నిరుద్యోగులు ప్రమోషన్లు కోరే ఉద్యోగులు

1. AGRICULTURE: వ్యవసాయము,
2. PRESS COMPOSE. ప్రెస్ కంపోజ్
3. DRAWING 4.WEAVING మొ.

ప్రభుత్వ పరీక్షల్లో స్వాన్లై మంచి ఉద్యోగాలు పొందండి. విద్యార్హత: 8నుండి డిగ్రీ వరకు ఏ క్వాలిఫైడ్ Regular / Postal లో రోజులు. ఫీజు కన్సెషన్లు కాక్ ఉచిత వసతి, భోజనాలు, రు 170 - స్టాంపింగ్. ఈ బ్యాచ్ దరఖాస్తులకు రు. 3/- M.O. [illegible]నేరుగా 15వరకు పంపండి Principal B T & A.T. Training College, Guntur.522002, Arendalpet 5/5

(శాఖ) Gudivada-522 301 Near AmericanHospital KrishnaDt.

చిత్ర నిర్మాతలకు చక్కటి సదవకాశం

[illegible] నిర్మాతలు [illegible] కథాంశంతో ప్రయోజనాత్మక కథలు, పాటలు సందర్భ సన్నివేశాలు అనుసరించి కాకుండా పాటలు,గేయములుగా ఉన్నవి ఆసక్తికుడు బడ్జెటులో చిత్రములు నిర్మించవచ్చును. పూర్తి వివరములు లేఖ ద్వారా (Correspondent) కు రు. 3 00 ఎం ఒ. పంపుడు.

M. Appa Rao,
C/o M. Yerraiah garu,
Peddeti vari St, Rest House Road
BHIMAVARAM—534 202 (W.G Dt. A.P)

శ్రీమతి కాసు రాఘవమ్మ బహ్మానందరెడ్డి కళాశాల నర్సరావుపేట.

ప్రిన్సిపాల్ ఉద్యోగులకు దరఖాస్తులు, సర్టిఫికేట్లు, ట్రూ కాపీలతో మే, 15 ప్రకటన వెలువడిన 15 రోజులు మించకుండా సెక్రెటరీ&కరస్పాండెంట్‌కు చేరునట్లుగా పంపవలెను.

అర్హతలు . ఆంధ్రా యూనివర్సిటీ నిబంధనల ప్రకారం

జీతము : ప్రభుత్వ నుండనల ప్రకారము

దరఖాస్తులు కాపీలు, గుంటూరుజిల్లా విద్యా శాఖాధికారిగారికి మరియు ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రారుగారికి పంపవలెను. ఇంటర్వ్యూ తేది తరువాత తెలుపబడును.

నర్సరావుపేట, 29 4.1980 } (సం) డి కృష్ణారెడ్డి, సెక్రెటరీ & కరస్పాండెంట్.

ప్రకటన

రెఫరెన్స్: "మనవూరి రాముడు" - చేతన చిత్రవారి

కలరీ ప్రొడక్షన్ నెం. 2

అన్ని హక్కులనూ యికమీదటకూడా కొనసాగు భాగస్వాములు శ్రీమతి పి.సుందరి మరియు శ్రీ ఎస్. మోహనరాజులకు వదలి "శ్రీ చేతనచిత్ర" భాగస్వామ్యము నుండి నా పేరు వాస్తవ్యులు భాగస్వామి శ్రీ బంగారు. నీరభద్రం 1—1—1980న విరమించుకొన్నారు.మరియు మేనేజింగ్ పార్టనర్ పటమట, విజయవాడ—6 వాస్తవ్యులు శ్రీ జి.శ్రీనివాసరావు "శ్రీ చేతనచిత్ర" ప్రొడక్షన్ నెం—2నుండి13—3—1980న విరమించుకొన్నారు.

అందువే 'శ్రీ చేతనచిత్ర' ప్రొడక్షన్ నెం.2 సర్వహక్కులు ఈ క్రింది సంతకపు దారునికి మాత్రమే చెందియున్నవి ఎవరైననూ, ఈ హక్కులలో ఏవిధముగానైననూ ఈ క్రింది సంతకపుదారు తప్ప మరెవరికోనైననూ వ్యవహరించినచో దాని వలన వచ్చు కష్టనష్టములు వారివియే అగును.

మద్రాసు—18, 1—5—1980 } శ్రీమతి పి. సుందరి, శ్రీ ఎస్ మోహనరాజు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖాధికారివారి కార్యాలయము, శ్రీకాకుళము

R. C. No. 6539/79/A Dt 25—4-1980

సవరింపబడిన వేలంప్రకటన

[illegible] నెం. 6339/79 [illegible] 13—3—80 లో జారీ [illegible] వేలము పాటలు జరుగుతుంది.

వేలము తేదీ	సమయం	వేలమువేయు స్థలం	ఎస్టిమేటు విలువ	పనిపూర్తి చేయవలసిన స్థలము
4-5-1980	ఉ. 11	శ్రీకాకుళం	పెద్ద కలప సుమారు	శ్రీకాకుళం డిపో
24-5-1980	గంటలకు	,,	450 ఘ.మీ సరుగుడు	మచిలేశము
4-6-1980	,,	,,	పంచదారకు సుమారు	పత్తవలస మరియు
24-6-1980			600 ఘ. మీ.మరియు సరుగుడు పానుము	బలరామపురం.
15-5-1980	,,	కురుపాం	సిగ్గిలం కలు	కురుపాం అటవీ రేంజి
15-6-1980			మరియు టేకుపోల్స్ సుమారు 70	ఆఫీసు ఆవరణ.
14-5-1980	,,	సాలూరు	సుమారు 79419	దుగ్గేరు డిపో 65382
28-5-1980			మెదరివెదురు	పాలిపెంట
14-6-1980				14036
28-6-1980				

డి. హరినాథరావు,
జిల్లా అటవీ శాఖాధికారి,
శ్రీకాకుళము.

IPR No 706/C2/Advt 80

శ్రీ అమరేశ్వరస్వామివారి దేవస్థానం

అమరావతి

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా మంగళగిరి తాలూకా అమరావతి గ్రామములో వేంచేసియున్న శ్రీ అమరేశ్వరస్వామివారి దేవస్థానం తాలూకు ఈ క్రింద ఉదహరించిన బహుమతి పదరు దేవస్థానం కార్యనిర్వహణాధికారిచే కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పని వివరము	ఎస్టిమేటు విలువ	ఎర్నెస్టు మనీ డిపాజిట్టు	టెండరు పెడ్యూలు ఖరీదు	పని తరువాత	పని పూర్తి చేయవలసిన కాలము
1] శ్రీ అమరేశ్వరస్వామి వారిదేవస్థానంయందు కన్‌స్ట్రక్షన్ ఆఫ్ రిటెయినింగ్ వాల్ మొదలుగాగల పనులు.	రు.పై 12,767.00	రు.పై 638.00	రు.పై 16.00	యల్. యన్.	30రోజులు
2] స్పెషల్ రిపేర్స్ టు స్టైర్స్ కమ్ వాహనశాల మరియు టెండరుప్రాకారములో కౌంటర్ రూమ్స్.	9,663.00	483.00	16.00	యల్. యన్.	30రోజులు

పైన పేర్కొనబడిన విధముగా సదరువనికి చెల్లించవలసిన ఎర్నెస్టుమనీ డిపాజిట్టు దేవస్థానం ఆఫీసులో చెల్లించి, సదరు రశీదును పూర్తి చేసిన టెండరు పెడ్యూలులో జతపరచి దాఖలు చేయవలయును. ఎర్నెస్టుమనీ డిపాజిట్టు చెల్లించిన రశీదు జతపరచని టెండర్లు అంగీకరించబడవు. టెండరు పెడ్యూలు దేవస్థానం ఆఫీసులో 15.5.80 తేది సాయంత్రం 5 గంటలవరకు రు. 16 చెల్లించి పొందవచ్చును. పూర్తిచేసిన టెండర్లు ది. 16.5.80 మధ్యాహ్నం 1గం.వరకు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 5 గం.లకు సదరు దేవస్థానం కార్యనిర్వహణాధికారిచే గుంటూరుయందుగల [బ్రాడిపేట4వలైను] డిప్యూటీ కమీషనర్ ఎండోమెంట్స్ డిపార్టుమెంటు వారి ఆఫీసులో, డిప్యూటీ కమీషనర్‌గారి సమక్షమున లేక వారి అనుమతి పొందిన వారి సమక్షమున మరియు హాజరయిన టెండరుదార్ల సమక్షమున సీలు వేసిన టెండర్లు తెరువబడును. టెండర్లు అన్నింటిని కాని, ఏ ఒక్క టెండర్లు కాని ఏ కారణము తెలుపకయే తిరస్కరించు అధికారము దేవస్థానము అధికారులకు కలదు. మిగిలిన టెండరు షరతులు దేవస్థానం ఆఫీసు వద్ద తెలుసుకొనవచ్చును.

యం. రాజగోపాలరావు,
కార్యనిర్వహణాధికారి,
శ్రీ అమరేశ్వరస్వామివారి దేవస్థానము, అమరావతి.

అమరావతి, ది. 29—4—80

RESULT RAJASTHAN STATE LOTTERIES

తేది 29-4-1980 న జైపూర్‌వద్ద జరిగిన 72వ బంపర్ డ్రా యొక్క 1 వ మిని డ్రా ఫలితములు

మొదటి బహుమతి : [1] రు. 60,000 లు
టిక్కెట్ నెంబరు A 580471
రెండవ బహుమతి : [1] రు. 6,000లు
టిక్కెట్ నెంబరు C 322586
మూడవ బహుమతి : [6] ఒక్కొకటి రు. 600లు [ఒకొకటి సీరీస్‌లో ఒకటి]

A280700 B 303296 C 373202
D197218 E 193483 F 494916

కన్సోలేషన్ బహుమతులు [360]

రు. 30 లు ఒకొకటి ఈ క్రింద తెలుపబడిన 4 సంఖ్యలతో అంతమయ్యే అయా సీరీస్‌ల అన్ని టిక్కెట్లకు.

A 9448 B 7142 C 0137 D 4996 E 3391 F 7094

2, 3, 4 మిని డ్రాలు 19వ మే నెల 6, 13, 20 తేదీలలో

72 వ గొప్ప బంపర్ డ్రా తేదీ 3-6-1980

మొదటి బహుమతి రు 30,00,000 [30 లక్షలు]

సదే మి లక్కీ టిక్కెట్ కొనండి

డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ లండ్ స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూర్

హిందూస్థాన్ జింక్ లిమిటెడ్

భారత ప్రభుత్వ యాజమాన్యసంస్థ)

జింక్ స్మెల్టర్ పి ఒ విశాఖపట్టణము 530 015

ఎస్. ఇ టి నెం 80(4)/ఎస్, ఎస్/ఎ. జస్. ఎస్/80 తేది 28—4—80

టెండరు నోటీసు

ప్రఖ్యాతిపొందిన, అనుభవజ్ఞులైన, వారులు గలిగిన కంట్రాక్టరులుండి కవరుపై రుపు ఎస్ ఎ. టి నెం మరియు తెరువు తేదీ వ్రాయబడిన సీలువేయబడిన టెండర్లు

Handling of various Materials within the plant premises e q Removal Transportation and Stacking of Materials like Waelz Slag Clinker Oxide Raw Zinc Oxide, Lead Sulphate etc On Annual Contract Basis.

టెండరు డాకుమెంట్లను, ప్రతి సెట్టుకు రు.25 లు నగదుగానాగాని, హిందూస్థాన్ జింక్ లిమిటెడ్, విశాఖపట్టణం వారి పేరున తీయబడిన డి.డి. ద్వారా గాని చెల్లించి రీజినల్ మైనార్స్ మేనేజర్, హిందూస్థాన్ జింక్ లిమిటెడ్ వారి నుండి కొనవచ్చును.

టెండరు ఫారమును ఆఫీసులో12—5—80న మధ్యాహ్నం 2 గంటలవరకు స్వీకరించబడును. అదే రోజు సదు క్రింది సంతకందారునివే తెరచునప్పుడు హాజరు కాదలచిన టెండరుదారుల సమక్షములో తెరువబడును.

ధరావతు సొమ్ము రు.2000 లు, వైజాగ్‌జింక్ స్మెల్టర్ ఎకౌంట్స్ డిపార్ట్‌మెంట్‌నకు నగదుగా చెల్లించి అధికారపూర్వక రశీదును పొంది ఉండి గాని లేక హిందూస్థాన్ జింక్ లిమిటెడ్, విశాఖపట్టణం వారి పేరున తీయబడిన క్రాస్డ్ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారాగాని చెల్లించవలెను. అట్టిది లేని టెండర్లు నిలువలేనివిగా చూడబడును. మరే విధమైన రూపములోనూ ధరావతు సొమ్ము అంగీకరించబడదు.

అందుకు గల ఎట్టి కారణము తెలుపకయే దేనినైననూ లేక అన్ని టెండరులను నిరాకరించు హక్కు కంపెనీదే ఉన్నది.

(సం) ఎస్. ఎస్ రాయ్,
డిప్యూటీ చీఫ్, [మెటీరియల్ సర్వీసెస్].

మహేంద్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్

M.F.C

మహేంద్రనగర్, గొల్లపూడి-521 225

ప్రధాన కార్యాలయము నందు 27-4 80 వ తేది ఆదివారం జరిగిన కల్పితరు గ్రూపుల డ్రా ఫలితములు

1. కల్పతరు గ్రూపు 43వ డ్రా : రూ. 1000. నెం. 6600, రూ. 500 నెంబర్లు : 04032, 8327, 0698.
2. కామధేను గ్రూపు 36వ డ్రా : రూ. 1000 నెం. 18399, రూ. 500 నెం. 17781.
3. భాగ్యలక్ష్మి గ్రూపు 31వ డ్రా : రూ. 1000 నెం. 14421, రూ. 500 నెం. 19825.
4. ధనలక్ష్మి గ్రూపు 26వ డ్రా రూ 1000 నెం. 05784, రూ. 500 నెం 00006, రూ. 50 చొప్పున 3000మందికి యీ దిగువ నెంబర్లు చివర కల్గినవారికి వచ్చినవి. నెంబర్లు 44, 04, 10, 50, 43, 37, 45, 88, 85, 74, 07, 09, 55, 22, 29.
5. పరమేశ్వరి గ్రూపు 19వ డ్రా రూ. 1000 నెం. 15397, రూ. 500 నెం 18555.
6. సంధ్యామ్మ గ్రూపు 31వ డ్రా . రూ 500 నెం. 06072, రూ. 250 నెం 15832, రూ 5 చొప్పున 300 మందికి యీ దిగువ నెంబరు చివర కల్గినవారికి వచ్చినవి. నెం 68
7. సంతోషి గ్రూపు 26వ డ్రా రూ 500 నెం 15859, రూ. 250 నెం. 11709, రూ 25 చొప్పున 1200మందికి యీ దిగువ నెంబర్లు చివర కల్గిన వారికి వచ్చినవి నెంబర్లు 32, 06, 42, 77. రూ. 5 చొప్పున 300 మందికి యీ దిగువ నెంబర్లు చివర కల్గినవారికి వచ్చినవి. నెం. 00.
8. సంపన్న గ్రూపు 19వ డ్రా రూ. 500 నెం 09282, రూ. 250 నెం. 17815. రూ 25 చొప్పున 1200మందికి యీ దిగువ నెంబర్లు చివర కల్గిన వారికి వచ్చినవి. నెంబర్లు 70, 39, 09, 67, రూ. 5 చొప్పున 300 మందికి యీ దిగువ నెంబరు చివర కల్గిన వారికి వచ్చినవి. నెం. 92.
9. సౌజన్య గ్రూపు 15వ డ్రా : రూ. 500 నెం 09563, రూ. 250 నెం. 28853. రూ. 5 చొప్పున 300 మందికి యీదిగువ నెంబర్లు చివర కల్గిన వారికి వచ్చినవి . నెం. 78.
10. సౌభాగ్య గ్రూపు 8వ డ్రా : రూ. 500 నెం 02430, రూ. 250 నెం. 19588, రూ 5 చొప్పున 200 మందికి యీ దిగువ నెంబరు చివర కల్గిన వారికి వచ్చినవి. నెం. 39.

25—5—80న తే. ఆదివారం జరగబోవు మా కల్పితరు గ్రూపుల డ్రాలన్నియు గొల్లపూడి మహేంద్రనగర్ నందలి మా ప్రధాన కార్యాలయమునందు జరుగును.

వ్యవసాయమార్కెట్ కమిటి కార్యాలయం

సూర్యాపేట, నల్గొండ జిల్లా

సంఖ్య:వ్య మా.క.సూర్యాపేట/80 81/278 తేది, 23-4 1980

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపినపనులకు రిజిస్టరు కాంట్రాక్టుదారులనుండి టెండర్లు ది 21 సాయంత్రం 3—00 గంటలకు సదరు వ్యవసాయ మార్కెట్టు కమిటి కార్యదర్శిగారిచే విడిచిపెట్టిన సీలు కవర్ల ద్వారా తీసుకొనబడి అదేరోజు సాయంత్రం 4—00 గంటలకు తెరువబడును, టెండరు అంగీకరించు అధికారి ఎట్టి కారణము తెలుపకుండనే ఏ టెండరు, వాటి అన్ని టెండరులను కాని నిరాకరించుటకుపూర్తి అధికారం కలిగి ఉన్నారు.

క్రమ సంఖ్య	పనిపేరు	కాంట్రాక్టు విలువ	ఈ ఎం డి. విలువ	పనిపూర్తి చేయుకాలం నెలలు	టెండరు ఫెడ్యూల్ ఖరీదు	కాంట్రాక్టు విధానము.
		రు.	రు.		రు.	
1.	తిరుమలగిరి మార్కెట్ యార్డులో వ్యవసాయ గోదాము నిర్మించుట (కట్టడము)	70000	1750	4 నెలలు	52.50	ఎల్.ఎస్.
2.	తిరుమలగిరి సబ్‌మార్కెటు యార్డులో బావి త్రవ్వకము10' వెడల్పు	12600	320	3 నెలలు	10.30	టి—2,
3.	తిరుమలగిరి సబ్‌యార్డులో నీటితొట్టి నిర్మించుట.	6300	60	2 నెలలు	10.30	టి—2
4	సూర్యాపేట యార్డులో క్యాంటీను రిపేరింగు కలరింగు చేయుట.	3400	80	2 నెలలు	10 30	టి—2.
5	తిరుమలగిరిసబ్ యార్డులో వ్యవసాయగోదాము సిమెంటు బుజాలు (ట్రెస్సెల్) బిగించుట.	32000	750	[illegible]	10 30	టి—2.

1. టెండరు ఫెడ్యూలు సొందుటకు దరఖాస్తు యొక్క [illegible] 16— —1980 లో కార్యాలయము పనివేళలు దాటియందు మా [illegible]
2. టెండరు ఫెడ్యూల్‌పొందుటకు ఫెడ్యూల్‌లో [illegible] లేదా దరఖాస్తు వెంట జతపరచవలెను.
3. టెండరు ఫెడ్యూలు అందుకుటకు 19—5—1980 [illegible] పొందవచ్చును.
4. ఇతర వివరములు మార్కెట్ కార్యాలయములో కార్యాలయము పనివేళలు వేళలయందు అడిగి తెలుసుకొనవలయును.

సంతకము
(సం) పోల్యాయి మాధవరెడ్డి
కార్యదర్శి
వ్యవసాయ మార్కెటుకమిటి, సూర్యాపేట.

సంతకము
(సం) బొక్క వెంకటరెడ్డి, బి.ఎస్ సి,
అధ్యక్షులు,
వ్యవసాయ మార్కెటుకమిటి, సూర్యాపేట.

బరోడా డిప్యూటి మేయర్ ప్రభృతులకు బెయిలు

బరోడా, మే 2 : శ్రీమతి గాంధిపై కత్తి వేటు ఉదంతంలో, ఎలాంటికుట్ర లేదిని, ఢిల్లీ పోలీసులు ఏదో విధంగా ఇందులో కుట్ర ఉన్నట్టు నిరూపించ కోరాదని బరోడా చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ ఆర్. ఇ. లాల్ జీ నిన్న తీవ్రంగా విమర్శించి లాల్వాని సహనిందితులుగా విలుపబడిన బరోడా డిప్యూటీ మేయర్ శ్రీ ప్రతాప్‌రాయ్ రాంచంద్రాని మరి నల్గురికి రు 1000ల వంతున పై వ్యక్తిగత పూచీపై బెయిలు యిచ్చారు

ఢిల్లీ పోలీసులు ఢిల్లీ ప్రభుత్వాన్ని మెప్పించ గోరారు లేదా ఎవరో ఉన్నతాధికార్ల ఆదేశాల ప్రకారం పని చేస్తున్నారని శ్రీ లాల్ జీ తమ సుదీర్ఘ ఉత్తర్వులో అన్నారు.

ఈ ఐదుగురికి మరి ఏడు రోజుల రిమాండ్ విధించాలని, వారిని తిరిగి ఢిల్లీకి తీసుకువెళ్లేందుకు అనుమతించాలని ఢిల్లీ పోలీసులు పెట్టుకున్న దరఖాస్తును శ్రీలాల్ జీ త్రోసిపుచ్చారు. ఈ సహనిందితులనుగాని, రోగిష్టి అయిన ప్రధాన నిందితుడగు లాల్వానీనిగాని తమ అనుమతి కో కుండా ఢిల్లీ పోలీసులు ఢిల్లీకి తీసుకొనివెళ్లవలసిన పనే లేదు ని కూడా లాల్ జీ ఖండితంగా అన్నారు.

మనస్సమితంలేని లాల్వాని చేసిన ఈ చర్య వెనుక కుట్ర ఏదైనా ఉన్నట్టు పోలీసుల డైరీలో అ రేం ఎంనా దాఖలా లే ని శ్రీ లాల్ జీ అన్నారు.

ప్రభుత్వాన్ని న్యాయవిభాగానికన్నుష్ట భాషలో నిందిస్తూ లాల్వాని ప్రచురించిన కర పత్రాలను మేజిస్ట్రేట్ ఉదహరించారు ఒక కరపత్రంలో శ్రీ మొరార్జీ శ్రీమతి గాంధి, శ్రీ సంజయ్‌గాంధిలను లాల్వానీ నిందించాడు. లాల్వాని అద్దె ఇంటి కేసులో తాను[లాల్వాని] వోడిపోయి కోర్టు న్యాయ మూర్తిని లాల్వాని మరొక కర పత్రంలో నిందించాడు.

అంతే కాదు. లాల్వాని బ్రిటిష్ పాలనను పొగిడి, దేశాన్ని ఇంకెంతో విదేశం పాలించాలని కోరాడు. నిషేధం ఉన్న ఎవరైనా ఈ దేశం మళ్లీ బానిస కావాలని కోరుతాడా? అనిమేజిస్ట్రేట్ శ్రీ లాలాజీ వర్ణించారు

ఏప్రిల్ 14వ ప్రధానిపై కత్తివేటు సంఘటన జరిగిన తర్వాత ఆ నెలరోజుల బరోడా డిప్యూటీ మేయర్ శ్రీ రామచంద్రాని మరి నలుగురు అరెస్టు చేయబడ్డారు. బరోడా ఢిల్లీలో వారం రోజులు వారు పోలీసు కస్టడీలో ఉన్నారు రెండు విడతలుగా బరోడాలో నాలుగు రోజులు వ్యాయ నిర్బంధంలో గడిపారు

గురువారం శ్రీ లాల్ జీవారికి తాత్కాలిక బెయిలు యిచ్చారు.

లాల్వాని ప్రకటనలాధారంగా విద్యావంతుడు గౌరవనీయుడు నయిన బరోడా డిప్యూటీ మేయర్ శ్రీ రామచంద్రానికి మూడు [illegible] జాతీయ పోలీసులు అని మెజిస్ట్రేట్ అన్నారు

శ్రీ రామచంద్రాని భారతీయ జనతా పార్టీకి చెందిన [illegible] ప్రొసెక్యూషన్ వారు ఎర్పాటు చేసిందన్ని గురించి ప్రస్తావిస్తూ మేజిస్ట్రేట్ శ్రీ లాలాజీ రాజకీయ సంబంధాలు ఉండడం నేరమేమీ కాదు అని స్పష్టం చేశారు.

ఈ ఐదుగురిపై ఢిల్లీ కోర్టులో ఏదైనా ఆరోపణ పత్రం దాఖలయిందేమో ఢిల్లీ పోలీసులు వారికి తెలియజేయాలి అని మేజిస్ట్రేట్ ఆదేశించారు.

మేజిస్ట్రేట్ ఉత్తర్వులపై జస్టిస్ కృష్ణ అయ్యర్ కోర్టులో ప్రభుత్వం అప్పీలు ఫైలుదలు సున్నదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ హేస్ కుమార్ జవేరి ప్రకటించారు.

ఉత్తరప్రదేశ్‌లో యువజన కాంగ్రెసు(ఐ)కి 80 టిక్కెట్లు

న్యూఢిల్

ఆంధ్ర సచిత్ర
వారపత్రిక చదవండి





ఫుట్‌బాల్ పోటీలో తూర్పు బెంగాల్ సెమి ఫైనల్స్‌చేరిక

కలకత్తా, మే 2 : తూర్పు బెంగాలు జట్టు, టెంపో స్పోర్ట్స్ క్లబ్, గోవా జట్టును 3—0 స్కోరుతో వోడించి, ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నది.

నెహ్రూ గ్రౌండ్‌లో ఎవర్‌లాస్ట్ బొంబాయి జట్టు, హెచ్. ఎ. ఎల్. బెంగుళూరును 2—0 స్కోరుతో వోడించింది.

రేపు మోహన్‌బాగాన్ మహ్మడన్ స్పోర్టింగ్ క్లబ్‌కు మధ్య సెమీ ఫైనల్స్ పోటీ జరుగుతుంది. ఆదివారం తూర్పు బెంగాలు, పంజాబ్ పోలీసు జట్ల మధ్య మరో సెమీఫైనల్స్ జరుగుతుంది

ఎబ్ జూనియర్ ఫుట్‌బాల్ పోటీలు

కలకత్తా, మే 2 : జాతీయ సబ్ జూనియర్ ఫుట్ బాల్ పోటీలలో విన్న అస్సాం జట్టు మణిపూర్‌ను వోడించి ఫైనల్స్‌కు చేరుకున్నది.

పంజాబ్ పోలీసు జట్టు

టోటికోరన్, మే 2 : జూనియర్ లెవెన్ మద్రాసు జట్టు, పంజాబ్ పోలీసు జట్టును వోడించి స్పయిల్ కప్ ఫుట్ బాల్ పోటీలో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నది.

విశాఖట్రాఫీ ఫుట్ బాల్

విశాఖపట్నం, మే 2 : విశాఖ ట్రాఫీ ఫుట్‌బాల్ పోటీలలో ఆగ్నేయ రైల్వే [కలకత్తా] స్పోర్ట్స్ క్లబ్ జట్టు, ఏ. జి. ఆఫీస్ రిక్రియేషన్ క్లబ్ [హైదరాబాదు] జట్టును 3—0 స్కోరుతో వోడించి, సెమి ఫైనల్స్‌కు చేరుకొన్నది. ఆట ప్రథమార్థంలో విజేతలు 1—0 ఆధిక్యతతో ఉన్నారు.

కారమ్స్ పోటీలు

గుంటూరు, మే 2 : గుంటూరులో గత మూడు రోజులుగా గుంటూరు రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యాన జరుగుతున్న రాష్ట్ర కారమ్స్ పోటీలలోని విన్న సాయంత్రం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో సరుటి విజేత విజయవాడ ఆం. టి. సి. కి చెందిన ఎం. వి. ఎస్. ఎం. డి. వరాశర్ 8—29, 29—0, 29—27 స్కోరుతో గుంటూరు అనవేమా క్లబ్‌కు చెందిన పి. వీరవరప్రసాదరావును వోడించి చాంపియన్‌షిప్‌ను నిలబెట్టుకున్నారు. పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లో పరాశరు ఎస్. అప్పారావుతో కలసి [ఆంధ్రప్రభ, విజయవాడతో] కలసి 19—29, 29—27, 29—17, స్కోరుతో వై. సి. ఎ. క్లబు [గుంటూరు]కు చెందిన జి. ఆంజనేయులు ఎల్. రాంబాబులను వోడించి చాంపియన్‌షిప్‌లను కైవసం చేసుకొన్నారు.

వెటరన్ సింగిల్స్‌లో విజయవాడ సౌత్ సెంట్రల్ రైల్వేకు చెందిన ఎస్. కె. మస్తాను 29—17, 29—0 స్కోరుతో గుంటూరు వై. సి. ఎ. క్లబ్‌కు చెందిన పి. రత్తయ్యను వోడించారు. జూనియర్ బాయిస్ సింగిల్స్ ఫైనల్స్‌లో వై. సి. ఎ. క్లబ్, గుంటూరుకు చెందిన జి. ఆంజనేయులు 29—1, 29—3 స్కోరుతో చిలకలూరిపేటకు చెందిన ఎస్ లక్ష్మీనారాయణను వోడించారు. తదుపరి జరిగిన బహుమతి ప్రధాన సభకు శాసనమండలి సభ్యులు, రాష్ట్ర క్యారమ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతి ప్రదానం చేశారు.

సభకు ఆల్ ఇండియా క్యారమ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర క్యారమ్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ వి. రాజగోపాలచారి నివేదిక సమర్పించారు తొలుత రిక్రియేషన్ క్లబ్ కార్యదర్శి శ్రీ కె. బ్రహ్మానందరావు స్వాగతం పలికారు. క్రీడా విభాగం కార్యదర్శి శ్రీ ఎం పుల్లారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

బాడ్మింటన్ పోటీలకు ఆంధ్రజట్టు

గుంటూరు, మే 2 : నెల్లూరులో మే 14 నుంచి 18 వరకు జరగబోయే దక్షిణ మండల జాతీయ బాడ్మింటన్ పోటీలలో పాల్గొనే ఆంధ్రరాష్ట్ర జట్టు సభ్యుల పేర్లు నిన్న ఇక్కడ రాష్ట్ర సంఘకార్యదర్శి శ్రీ వై. వెంకటేశ్వరరావు ప్రకటించారు. పురుషుల జట్టు జస్బీర్ సింగ్, పి. వి. కే. గోపాలన్, ప్రేమ్ కపూర్,

శ్రీ పడ్డి ముత్యాలరావు కాలధర్మం

కావాడ, మే 2 : మాజీ శాసనసభ్యులు శ్రీ పడ్డి ముత్యాలరావు [illegible] 62వ యేట కాలధర్మం చెందారు. [illegible] 2 వ తేదీన పంగతులైనారు. [illegible] కుమార్తె, [illegible] కుమారులు, [illegible] కుటుంబ. గత ఎన్నికలలో [illegible] లక్ష్మీనగర్ లోక్ [illegible] (స్వతంత్ర) [illegible] శ్రీ పడ్డి ముత్యాలరావు [illegible] శ్రీ ఎం.వి. [illegible] ఆయన కుటుంబ [illegible] ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd, by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radha krishna, Vijayawada. Phones: 75667 & 75226.